www.epaper.asthram.com

# సామాన్యుడి అస్త్రం

తెలుగు దినపత్రిక

బుధవారం 17 డిసెంబర్ 2025

సంగారెడ్డి సంచిక : 96 సంపుటి : 1 పేజీలు : 8 వెల : రూ. 5/-

## రూ. 4,000 పెరిగిన బంగారం.. తులం ఇప్పుడు రూ. 1.37 లక్షలు

బంగారం ధరలు మరోసారి కొత్త రికార్డు గరిష్టాలకు చేరాయి. అంతర్జాతీయ పరిణామాలకు తోడు దేశీయ మార్కెట్లో భారీ గిరాకీ కారణంగా ధరలు దూసుకెళు తున్నాయి. ఆల్ ఇండియా సరాఫా అసోసియేషన్ ప్రకారం, సోమవారం దేశ రాజధాని ఢిల్లీలో బంగారం ధర ఒక్కరోజే రూ. 4,000 పెరిగి రూ. 1,37,600కి చేరుకుంది. హైదరాబాద్ మార్కెట్లో స్వచ్ఛమైన పది గ్రాముల బంగారం రూ. 1,35,480కి చేరింది. ఆభరణాల తయారీలో వాడే 22 క్యారెట్ల పసిడి 10 గ్రాములు రూ. 1,24,100కి పెరిగింది.


## మా ఆదివాసీ దేవుళ్ల జోలికొస్తే ఊరుకునేది లేదు

- మంత్రి సీతక్క హెచ్చరిక
- రెండు విడతల పంచాయతీ ఎన్నికలు విజయవంతంగా పూర్తయ్యాయన్న మంత్రి
- ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చాటిందన్న సీతక్క
- పూర్తిస్థాయి నిధులు గ్రామాలకు అందాలనే ఉద్దేశంతో ఎన్నికలు నిర్వహించినట్లు వెల్లడి
- సమ్మక్క-సారలమ్మ జాతర, ఆదివాసీ సంస్కృతి, ఆత్మగౌరవంపై తప్పుడు వ్యాఖ్యలు చేసి, ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు జరుగుతున్నాయి



హైదరాబాద్

మా ఆదివాసీ దేవుళ్ల జోలికి వచ్చినా, మా అస్థిత్వాన్ని, ఆత్మగౌరవాన్ని దెబ్బతీసినా ఊరుకు నేది లేదని తెలంగాణ రాష్ట్ర మంత్రి సీతక్క హెచ్చరించారు. ఈరోజు ఆమె మీడియాతో మాట్లాడుతూ, సమ్మక్క-సారలమ్మ జాతర, ఆదివాసీ సంస్కృతి, ఆత్మగౌరవంపై తప్పుడు వ్యాఖ్యలు చేసి, ప్రజలను - మిగతా3లో



## మోదీకి ఆ రెండు అంశాలు అసలే గిట్టవు

- గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు మార్పుపై రాహుల్ గాంధీ ఆగ్రహం
- రాహుల్ గాంధీ ఆలోచనలు, పేదల హక్కులు మోదీకి నచ్చవని వ్యాఖ్య
- ● ఈ పథకాన్ని బలహీనపరచాలని పదేళ్లుగా చూస్తున్నారని ఆరోపణ
- గాంధీజీ గ్రామ స్వరాజ్యం ఆలోచనలకు ప్రతిరూపమే గ్రామీణ ఉపాధి హామీ పథకం

## పంచాయతీ పోరులో కోవర్టుల గుబులు

- తలపట్టుకుంటున్న అభ్యర్థులు
- ప్రత్యర్థులకు ఎప్పటికప్పుడు వ్యూహాల సమాచారం
- గడిచిన రెండు దశల్లో కోవర్టుల ప్రభావంతో పరాభవం
- మూడో విడతలోనూ అభ్యర్థుల ఆందోళన




హైదరాబాద్

పంచాయతీ ఎన్నికల్లో ఇక తుదిపోరు మాత్రమే మిగిలింది. మూడు దశల్లో జరగాల్సిన ఎన్నికల్లో ఇప్పటికే రెండు విడతలు పూర్తయ్యా యి. ఆఖరి విడత ఎన్నికలకు ప్రచారానికి సైతం సోమవారం సాయంత్రంతో తెర పడింది. గడిచిన రెండు దశల ఎన్నికల ఫలితాలను గమనిస్తే, ఆఖరి విడత బరిలో నిలిచిన అభ్యర్థులకు కోవర్టుల గుబులు పట్టుకుంది. ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు వ్యూహ, ప్రతివ్యూహాల విషయాల పట్ల ఎంత గోప్యంగా వ్యవహరించినా ప్రత్యర్థులకు సులువుగా తెలిసిపోతున్నా యి. దీంతో వారి బలాలు, బలహీనతలతో పాటు ఇతర వ్యూహాలు కూడా ప్రత్యర్థులకు చేరుతున్నాయనే సందేహంతో అభ్యర్థులు భయాందోళ నకు గురవుతున్నారు. పార్టీకి మద్దతు తెలుపుతూనే, ప్రత్యర్థులకు సమాచారమిస్తూ తమను బలహీన పరుస్తున్న కోవర్టులతో అభ్యర్థులు తలలు పట్టుకుంటు న్నారు. సొంత పార్టీలోనే ఎవరిని నమ్మాలో, ఎవరిని నమ్మకూడదో తెలియక అయోమయానికి గురవుతున్నారు. ఇరు వర్గాల్లోని ముఖ్యమైన వారి బలహీనతలను ఆసరాగా చేసుకొని తమవైపుకు మళ్లించికునే ప్రయత్నాలు జరుగుతున్నా, వాటిని అడ్డుకోవడం అభ్యర్థులకు కత్తిమీద సాములా మారింది. ఎప్పటికప్పుడు కోవర్టులు సమాచారాన్ని చేరవేస్తుండటంతో పోటీదారులు నిరత్సాహం - మిగతా3లో




## నేషనల్ హెరాల్డ్ కేసులో బిగ్ రిలీఫ్

- సోనియా, రాహుల్ గాంధీలకు బిగ్ రిలీఫ్ ఊరట
- నేషనల్ హెరాల్డ్ కేసులో చార్జ్‌షీట్‌ను ఈడీ అధికారులు దాఖలు చేసిన విషయం తెలిసిందే.
- ఈ కేసును పరిగణనలోకి తీసుకునేందుకు ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టు నిరాకరించింది.
- కేవలం ఓ వ్యక్తి ఇచ్చిన ఫిర్యాదు మేరకు దర్యాప్తు జరుగుతోంది



## ఏ బిల్లునూ ఇష్టారాజ్యంగా మార్చకూడదు


- ఎవరైనా వ్యక్తిగత అభిలాష, పక్షపాతం, స్వేచ్ఛ ఆధారంగా చట్టాలు చేయకూడదు
- గ్రామీణ ప్రజలకు ఉపాధి హామీ ఇచ్చే జీ- రామ్- జీ పథకాన్ని రద్దు చేసి కొత్త బిల్లుతో భర్తీ చేయడం అన్యాయం
- గ్రామీణ ఉపాధి హామీ పథకం దేశంలోని కోట్లాది కుటుంబాలకు రక్షణ కవచం.
- కాంగ్రెస్ సీనియర్ నేత ప్రియాంకా గాంధీ వాద్రా

## మావోయిస్టు హింసాత్మక ఘటనలు 89-శాతం తగ్గుముఖం




- కేంద్ర మంత్రి నిత్యానంద్ రాయ్
- 2010లో గరిష్ఠంగా 1,936 ఘటనలు నమోదవగా.. 2025 నాటికి 222కు చేరాయి
- వామపక్ష తీవ్రవాదాన్ని ఎదుర్కొనేందుకు తీసుకువచ్చిన జాతీయ విధానం-కార్యచరణ ప్రణాళిక సమర్థవంతంగా అమలవుతోంది
- గిరిజన, మారుమూల ప్రాంతాల అభివృద్ధిపై ప్రభుత్వం దృష్టి పెట్టడం మావోయిజం మూల కారణాలను పరిష్కరించింది

## ఆస్ట్రేలియా తరహాలో భారత్‌లోనూ కాల్పులు జరిగే అవకాశం



- ఇంటెలిజెన్స్ హెచ్చరిక
- ఆస్ట్రేలియాలోని బాండీ బీచ్‌లో తండ్రీకొడుకుల కాల్పులు, 16 మంది మృతి
- ఐసిస్ భావజాలంతోనే ఈ దాడికి పాల్పడినట్లు నిర్ధారణ
- భారత్‌లో న్యూ ఇయర్ వేడుకల లక్ష్యంగా దాడులు జరగొచ్చని నిఘా వర్గాల హెచ్చరిక
- దాడికి పాల్పడిన ఉగ్రవాదులు భారత పాస్‌పోర్టులు వాడినట్లు వెల్లడి
- గోవా వంటి పర్యాటక ప్రాంతాల్లో భద్రత కట్టుదిట్టం చేయాలని సూచన




## థాయ్-కంబోడియా సరిహద్దు వివాదం..

- తీవ్రమవుతున్న ఘర్షణలు.. థాయ్‌లాండ్ కీలక డిమాండ్
- కాల్పుల విరమణపై ముందు కంబోడియానే ప్రకటించాలని థాయ్‌లాండ్ డిమాండ్
- తమ భూభాగంపై కంబోడియానే దాడికి పాల్పడిందని ఆరోపణ
- సరిహద్దు ఘర్షణల్లో ఇప్పటివరకు 32 మంది మృతి
- దాదాపు 8 లక్షల మంది ప్రజలు నిరాశ్రయులుగా మారిన వైనం

## 9 కేంద్రీయ, 16 నవోదయ విద్యాలయాలను మంజూరు చేయండి



- కేంద్రానికి రేవంత్ విజ్ఞప్తి
- దిల్లీలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పర్యటన
- కేంద్రమంత్రులు నిర్మలా సీతారామన్, ధర్మేంద్ర ప్రధాన్‌తో భేటీ
- 4 లక్షల మందికి మెరుగైన విద్య అందుతుంది
- యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూళ్లకు పెట్టే ఖర్చును ఎస్‌ఆర్బీఎం పరిధి నుంచి తొలగించాలి
- తెలంగాణ రైజింగ్ విజన్ డాక్యుమెంట్‌ను సోనియాకు అందించిన సీఎం
- ఐఐఎం ఏర్పాటుకు అనుమతులు మంజూరు చేస్తే అవసరమైన వసతులు కల్పిస్తాం

హైదరాబాద్

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్? రెడ్డి దిల్లీ పర్యటనలో ఉన్నారు. కేంద్రమంత్రులు నిర్మలా సీతారామన్, ధర్మేంద్ర ప్రధాన్‌తో ఆయన భేటీ అయ్యారు. తెలంగాణ విజన్ డాక్యుమెంట్‌ను నిర్మలా సీతారామ న్‌కు ముఖ్యమంత్రి అందజేశారు. యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూళ్లకు పెట్టే ఖర్చును ఎస్‌ఆర్బీఎం పరిధి నుంచి తొలగించాలని రేవంత్ కోరారు. అనంతరం కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్?తో సీఎం సమావేశమయ్యారు. తెలంగాణలో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటుకు సహకరించాలని రేవంత్ రెడ్డి కేంద్రాన్ని కోరారు. దిల్లీ పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌ను కలిశారు. ఈ భేటీలో తెలంగాణ విజన్ డాక్యుమెంట్‌ను కేంద్ర మంత్రికి అందజేశారు. ఈ సందర్భం గా తెలంగాణలో 105 యంగ్ ఇండియా - మిగతా3లో



## ప్రధాని మోదీతో భేటీ విషయాలను లీక్ చేసిందెవరు

- ప్రధానమంత్రి నరేంద్రమోదీతో తెలంగాణ బీజేపీ ఎంపీల సమావేశంపై వచ్చిన లీకులపై కిషన్‌రెడ్డి ఆగ్రహం
- మోదీతో చర్చించిన విషయాలు బయటకు ఎలా వచ్చాయి
- ఎవరో కావాలనే ఈ విషయాలను లీకు చేశారు
- ఈ సమావేశంలో ప్రస్తావించిన అంశాలను బయటకు చెప్పొద్దని మోదీ చెప్పారు

ఢిల్లీ

ప్రధానమంత్రి నరేంద్రమోదీతో ఇటీవల తెలంగాణ బీజేపీ నేతలు సమావేశం అయిన విషయం తెలిసిందే. ఈ సమావేశంలో నేతలకు పలు కీలక అంశాలపై ప్రధాని మోదీ దిశానిర్దేశం చేశారు. అయితే ఈ భేటీలో ప్రస్తావించిన విషయాలు బయటకు వచ్చాయి. ఈ విషయంపై ఢిల్లీ వేదికగా కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి స్పందించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీతో తెలంగాణ బీజేపీ ఎంపీల సమావేశంపై వచ్చిన లీకులపై కిషన్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. మోదీతో చర్చించిన విషయాలు బయటకు ఎలా వచ్చాయని ప్రశ్నించారు. - మిగతా3లో

# మావోయిస్టు హింసాత్మక ఘటనలు 89శాతం తగ్గుముఖం



గత 15 సంవత్సరాల్లో వామపక్ష తీవ్రవాదానికి సంబంధించిన హింసాత్మక సంఘనటలు తగ్గుముఖం 89శాతం వరకు తగ్గుముఖం పట్టాయని కేంద్ర ప్రభుత్వం తెలిపింది. 2010లో గరిష్టంగా 1,936 ఘటనలు నమోదవగా.. 2025 నాటికి 222కు చేరాయని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి నిత్యానంద రాయ్ లోక్‌సభలో ఓ ప్రశ్నకు లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. వామపక్ష తీవ్రవాదాన్ని ఎదుర్కొనేందుకు తీసుకువచ్చిన జాతీయ విధానం–కార్యచరణ ప్రణాళిక సమర్థవంతంగా అమలవుతోందన్నారు. పౌరులు, సిబ్బంది మరణాలు 2010లో గరిష్టంగా 1,005 ఉండగా.. 91శాతం తగ్గి 2025 నాటికి 95కు చేరాయని పేర్కొన్నారు. ప్రభావిత జిల్లాల సంఖ్య ఏప్రిల్ 2018లో 126 నుంచి 90కి, జులై 2021లో 70కి, ఏప్రిల్ 2024లో 38కి, ఈ ఏడాది ఏప్రిల్ నాటికి 18, అక్టోబర్ వరకు కేవలం 11కి తగ్గాయన్నారు. ప్రస్తుతం మూడు జిల్లాలు మాత్రమే ప్రభావిత జిల్లాలుగా వర్గీకరించామన్నారు. గిరిజన, మారుమూల ప్రాంతాల అభివృద్ధిపై ప్రభుత్వం దృష్టి పెట్టడం మావోయిజం మూల కారణాలను పరిష్కరించిందన్నారు. మెరుగైన శాంతిభద్రతలు, భద్రతా పరిస్థితులు, మౌలిక సదుపాయాల్లో పెట్టుబడులతో పాటు ప్రభుత్వ, ప్రైవేటు పెట్టుబడుల పెరుగులతో సహా మెరుగైన ఆర్థిక అభివృద్ధికి అనుకూలమైన వాతావరణాన్ని సృష్టించాయన్నారు. మావోయిస్టులు జనజీవన స్రవంతిలో చేరేలా ప్రోత్సహించేందుకు కేంద్ర, రాష్ట్రాలు సమగ్ర లొంగుబాటు–పునరావాస విధానాలను రూపొందించాయన్నారు. ఎస్ఆర్ఈ పథకం కింద లొంగిపోయిన వారి పునరావాసం కోసం రాష్ట్రాలు చేసిన ఖర్చును కేంద్ర ప్రభుత్వం తిరిగి చెల్లిస్తుందన్నారు. పునరావాస ప్యాకేజీలో ఉన్నత స్థాయి కేడర్‌కు రూ.5లక్షలు, క్యాడర్‌కు రూ.2.5లక్షల తక్షణ గ్రాంట్ ఉంటుందని కేంద్రమంత్రి తెలిపారు. ఈ స్కీమ్‌లో ఆయుధాలు, మందుగుండును అప్పగించినందుకు ప్రోత్సాహకాలు అందిస్తారన్నారు. అదనంగా నచ్చిన వృత్తి, వ్యాపారంలో శిక్షణ ఇచ్చేందుకు మూడు సంవత్సరాల పాటు నెలకు రూ.10వేల ఉపకార వేతనం అందించే సదుపాయం కూడా ఉంటుందన్నారు. రోడ్డు నెట్‌వర్క్ విస్తరణ, టెలికమ్యూనికేషన్ కనెక్టివిటీ మెరుగుదల, విద్య, నైపుణ్యాభివృద్ధి, ఆర్థిక సమ్మిళితంపై ప్రత్యేక దృష్టి సారించి, మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల కోసం అనేక ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టామని కేంద్ర సహాయ మంత్రి వివరించారు. పదేళ్లలో నక్సల్స్ ప్రభావిత ప్రాంతాల్లో 656 పోలీస్‌స్టేషన్లు, ఆరేళ్లలో 377 కొత్త ప్రత్యేక పోలీస్ శిబిరాలు ఏర్పాటు చేసిన మావోయిస్టులను సమర్థవంతంగా ఎదుర్కొన్నట్లు మంత్రి వివరించారు. 14,987 కిలోమీటర్ల రహదారులను నిర్మించడంతో పాటు టెలికమ్యూనికేషన్ కనెక్టివిటీని మెరుగుపరిచేందుకు 9,118 టవర్లను ఏర్పాటు చేశామన్నారు. నైపుణ్యాభివృద్ధి కోసం 46 పారిశ్రామిక శిక్షణా సంస్థలు, 49 నైపుణ్యాభివృద్ధి కేంద్రాలను ప్రారంభించినట్లు చెప్పారు. గిరిజన ప్రాంతాల్లో నాణ్యమైన విద్యను అందించడానికి 179 ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలను ఏర్పాటు చేసినట్లు వివరించారు. పోస్టల్ శాఖ ఆయా జిల్లాల్లో బ్యాంకింగ్ సేవలతో కూడిన 6,025 పోస్టాఫీసులను ప్రారంభించిందని, భౌగోళిక రాజకీయ హింసతో అత్యంత ప్రభావితమైన జిల్లాల్లో 1,804 బ్యాంకు బ్రాంచ్‌లు, 1,321 ఏటీఎంలను ప్రారంభించారన్నారు. అభివృద్ధిని మరింత వేగవంతం చేయడానికి, వామపక్ష తీవ్రవాదంతో అత్యంత ప్రభావితమైన జిల్లాల్లోని కీలకమైన ప్రజా మౌలిక సదుపాయాల లోపాలను పరిష్కరించడానికి ప్రత్యేక కేంద్ర సహాయం (%ూజూ%) పథకం కింద నిధులను అందజేస్తున్నట్లు వివరించారు. 2017లో ఈ పథకం ప్రారంభమైనప్పటి నుంచి రూ.3,912.98 కోట్లు విడుదల చేసినట్లు కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి నిత్యానంద్ రాయ్ తెలిపారు.

# ఆధార్, పార్సిల్ అంటూ మహిళా టెకీని బెదిరించి రూ. 2 కోట్ల మోసం



డిజిటల్ అరెస్ట్ మోసానికి బలవుతున్న బాధితులు సంఖ్య అంతకంతకూ పెరుగుతోంది. నకిలీ అధికారుల వలలో పడి బాధితులు కోట్ల రూపాయలను నష్టపోతున్నారు. బాధితుల్లో విద్యాధికులే ఎ క్కువగా ఉండటం మరింత విచారకరం. తాజగా బెంగళూరుకు చెందిన ఐటీ ఉద్యోగి 2 కోట్ల విలువైన ఆస్తులను అమ్ముకున్న వైనం ఆందోళన రేపుతోంది. బెంగుళూరుకు చెందిన ఒక సాఫ్ట్‌వేర్ నిపుణురాలు బబితా దాస్ డిజిటల్ అరెస్ట్ స్కామ్‌లో రూ. 2 కోట్లు నష్టపోయింది. నకిలీ పోలీసుల డిమాండ్లను నెరవేర్చేందుకు తను ఉంటున్న ఇంటినీ, మరో రెండు ప్లాట్లను తెగనమ్ముకుంది. బాధితురాలు ఒక సాఫ్ట్‌వేర్ కంపెనీలో పనిచేస్తూ, తన 10 ఏళ్ల కొడుకుతో కలిసి విజ్ఞాన్ నగర్‌లోని ఫ్లాట్‌లో నివసిస్తోంది బబితా. జూన్‌లో, కొరియర్ అధికారిగా నటిస్తున్న ఒక వ్యక్తి నుండి ఆమెకు ఫోన్ వచ్చింది. ఆమె ఆధార్ కార్డుకు సంబంధించిన ఒక అనుమానాస్పద లగేజీని తాము స్వాధీనం చేసుకున్నట్లు నమ్మించాడు. ఆ కాల్‌ను తక్షణమే ముంబై పోలీసు అధికారులుగా చెప్పుకుంటున్న మరో కేటుగాళ్లకు బదిలీ చేశాడు. అరెస్టు చేస్తామని బెదిరించి, ధృవీకరణ పూర్తయ్యేవరకు బయటకు వెళ్లకూడదని హెచ్చరించారు. మోసగాళ్లు ఒక నిర్దిష్ట మొబైల్ అప్లికేషన్‌ను ఇన్‌స్టాల్ చేయాలని బెదిరించారు. తమకు సహకరించి అలా చేయకపోతే, కొడుకువిషయంలో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవలసి వస్తుందన్నారు. తాము చెప్పినట్టుగా చెల్లింపులు చేసి, ఆ తరువాత పోలీసుల ద్వారా తిరిగి పొందవచ్చని నమ్మబలికారు. దీంతో బిడ్డ భవిష్యత్తు గురించి భయపడిపోయిన ఆమె వాళ్లు చెప్పినట్టే చేసింది. తక్కువ ధరకే మలూరు లోని రెండు ప్లాట్లను , ఇటు తాను ఉంటున్న విజ్ఞాన్ నగర్ ఫ్లాట్‌ను కూడా అమ్మేసింది. తద్వారా వచ్చిన సొమ్మును ను మోసగాళ్ల బ్యాంకు ఖాతాలకు బదిలీ చేసింది. దీంతో పాటు ఆమె బ్యాంకు నుండి రుణం కూడా తీసుకుని సుమారు రూ. 2 కోట్లు మోసగాళ్లకు చెల్లించింది. ఆ తరువాత మోసగాళ్లు తరువాత డబ్బును తిరిగి పొందడానికి సమీపంలోని పోలీస్ స్టేషన్‌కు వెళ్లమని చెప్పి, అకస్మాత్తుగా కాల్ కట్ చేశారు. ఆ తర్వాత యథావిధిగానే వారి ఫోన్లు స్విచ్ ఆఫ్ అయ్యాయి. దీంతో మోసపోయానని గ్రహించిన ఆమె వైట్‌ఫీల్డ్ సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసిన పోలీసులు డిజిటల్ అరెస్ట్ స్కామ్‌పై దర్యాప్తు ప్రారంభించారు.

## థాయ్-కంబోడియా సరిహద్దు వివాదం..

ఆగ్నేయాసియా దేశాలైన థాయ్‌లాండ్, కంబోడియా మధ్య సరిహద్దు ఘర్షణలు కొనసాగుతున్న వేళ, థాయ్‌లాండ్ ఓ కీలక షరతు విధించింది. తమ భూభాగంపై దాడికి పాల్పడింది కంబోడియానే కాబట్టి, కాల్పుల విరమణను కూడా ఆ దేశమే ముందుగా ప్రకటించాలని స్పష్టం చేసింది. ఈ మేరకు థాయ్‌లాండ్ విదేశాంగ శాఖ ప్రతినిధి మరాటీ నలితా అండమో మంగళవారం బ్యాంకాక్‌లో జరిగిన మీడియా సమావేశంలో వెల్లడించారు. "థాయ్‌లాండ్ భూభాగంపై కంబోడియా దురాక్రమ ణకు పాల్పడింది. కాబట్టి, కాల్పుల విరమణ ఒప్పందాన్ని వారే ముందుగా ప్రకటించాలి" అని ఆమె పేర్కొన్నారు. అంతేకాకుండా, సరిహద్దు ప్రాంతాల్లోని ల్యాండ్‌మైన్‌లను తొలగించేందుకు కంబోడియా చిత్తశుద్ధితో సహకరించాలని కూడా డిమాండ్ చేశారు. అయితే, థాయ్‌లాండ్ చేసిన ఈ ప్రకటనపై కంబోడియా నుంచి తక్షణమే ఎలాంటి స్పందన రాలేదు. ఇరు దేశాల మధ్య 817 కిలోమీటర్ల సరిహద్దుపై చాలాకాలంగా వివాదాలున్నాయి. ఈ క్రమంలో డిసెంబర్ 7న జరిగిన ఓ ఘర్షణతో మరోసారి దాడులు మొదలయ్యాయి. ఈ తాజా ఘర్షణల్లో ఇరువైపులా సైనికులు, పౌరులతో కలిపి ఇప్పటివరకు 32 మంది మరణించారు. సుమారు 8 లక్షల మంది నిరాశ్రయులయ్యారు. ఒకరిపై ఒకరు దాడులకు పాల్పడ్డారంటూ ఇరు దేశాలు పరస్పరం ఆరోపణలు చేసుకుంటున్నాయి. గతంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మధ్యవర్తిత్వంతో జులైలో కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందం విఫలమైంది. గత శనివారం నుంచి కాల్పుల విరమణ అమల్లోకి వస్తుందని ట్రంప్ ప్రకటించినప్పటికీ, క్షేత్రస్థాయిలో పరిస్థితులు మారలేదు. సరిహద్దుల్లో ఇంకా పోరు కొనసాగుతూనే ఉంది.

# ఆ గుడిలో వెలగపండే ప్రసాదం!

డిసెంబరు నెలలో తొలి పున్నమి వచ్చిందంటే చాలు.. గూడచి వీరభద్రస్వామి ఆలయ ప్రాంగణంలో వెలగపండ్లు రాశులు పోసి కనిపిస్తాయి. దైవ దర్శనం పూర్తి చేస్తున్న భక్తులందరూ ఈ రాశుల వద్దకు చేరి డజన్లకు డజన్లు కొనుగోలు చేస్తూ కనిపిస్తారు. ఎందుకంటే కర్ణాటకలోని బెళగావి జిల్లా, రామదుర్గ తాలూలోని గూడచి వీరభద్రేశ్వర స్వామి జాతరకు హాజరైన వారందరూ స్వామివారి ప్రసాదంలా వెలగపండ్లు ఇళ్లకు తీసుకెళ్లడం వాడుక. అనాది కాలపు సంప్రదాయం. పౌర్ణమితో మొదలై ఐదు రోజులపాటు వైభవంగా జరిగే ఈ జాతరలో బెళగావితోపాటు పొరుగునే ఉన్న బాగల్‌కోట, విజయపుర, హావేరి జిల్లాల నుంచి కూడా భక్తులు పెద్ద ఎత్తున వస్తూంటారు. జాతర ఐదవ రోజున ఆలయంలో జరిగే లక్ష దీపోత్సవం ఒక హైలైట్. సాంప్రదాయికంగా ఈ జాతర జరిగేది ఐదు రోజులే అయినప్పటికీ పౌర్ణమి నుంచి తరువాతి అమావాస్య వరకూ భక్తుల రాకపోకలు జోరుగానే సాగుతూంటాయి. వచ్చిన వారిలో అత్యధికులు వెలగపండ్లను ప్రసాదంగా తీసుకెళ్లడమూ కద్దు. మనమంటే వెలగపండ్లు అని పిలుస్తున్నాం కూడా కర్ణాటకలో దీనికి బోలెడన్ని పేర్లు. బేల, బలవత్తే, దంతశఠ, కపిత్థ అన్న పేర్లు వాడుకలో ఉన్నాయి ఈ ప్రాంతంలో. శాస్త్రీయ నామం లిమోనియా అసిడిసిమా. ఇంగ్లీషులో 'వుడ్ ఆపిల్'. వీరభద్రేశ్వర ఆలయమున్న రామదుర్గ ప్రాంతంలో బళువల అని పిలుస్తారు. ఈ పండ్లను తీసుకెళ్లడంతోనే జాతర పూర్తయినట్లు వీరి నమ్మకం. అందుకే ఈ జాతరకు వెలగపండ్ల జాతరని కూడా స్థానికులు పిలుస్తూంటారని ఈరణ్ణ కామన్నవర తెలిపారు.

### లారీల కొద్దీ పంట..

వీరభద్రేశ్వర స్వామి ఆలయ జాతరకు లారీల కొద్దీ వెలగపండ్లు వస్తూంటాయి. ఈ ఏడాది సుమారు 15 లారీల వరకూ పండ్లు వచ్చినట్లు సమాచారం. ఏటా సుమారు యాభై మంది వరకూ వ్యాపారులు ఇక్కడ వెలగపండ్ల విక్రయాలు సాగిస్తూంటారు. వీటిని రాశులుగా పోసుకుని అమ్ముకునేందుకు, భక్తుల అవసరాల కోసం గ్రామపంచాయతీ, జాతర కమిటీలు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశాయి. జాతరకు వచ్చిన ఒక్కో కుటుంబం కనీసం ఐదారు డజన్ల వెలగపండ్లను ఖరీదు చేస్తాయని వ్యాపారి ద్యామణ్ణ నాగప్ప అమరగోళ తెలిపారు. మరి అన్ని పండ్లు ఏం చేసుకుంటారని ప్రశ్నిస్తే.. ఊళ్లో బంధు మిత్రులకు జాతర ప్రసాదంగా పంచుతారని సమాధానమిచ్చారు ఆయన. వెలగపండ్ల గుజ్జుకు బెల్లం కలిపి ఒక్కరోజు వదిలి తింటే ఆ రుచి అద్భుతం అని మనలో చాలామందికి తెలుసుకదా? ప్రసాదంగా పొందిన వారందరూ అంత మధురానుభూతి పొందాలన్నది ఈ సంప్రదాయం ఉద్దేశమేమో? ఆసక్తికరమైన అంశం ఏమిటంటే.. రామదుర్గం తాలూకాలో వెలగపండ్లు అందుబాటులో ఉండటం తక్కువ కావడం. హావేరీ, శిగ్గావి, హానగల్, గోంధీ, అనవట్టి వంటి ప్రాంతాల్లో దొరికే పండ్లను వ్యాపారులు ఇక్కడకు తీసుకొస్తూంటారు. ఎప్పుడో 12వ శతాబ్దంలో మడివాళ మాచప్ప శరణరు సందర్శించిన సందర్భంలో ఇక్కడి ప్రజలు ఎక్కువ మంది రోగాలపాలై ఉన్నారట. పోషకాలతో నిండిన వెలగపండ్లు తింటే మేలు జరుగుతుందని చెబితే ప్రజలు పట్టించుకోరని.. వీరభద్రేశ్వర ఆలయం.. జాతర వంటి ఏర్పాట్లు చేశారని ప్రతీతి. ప్రసాదంగా ఈ వెలగపండ్లు పంచడం కూడా అప్పుడే మొదలైందని చెబుతారు. అయితే ఈ కథకు సంబంధించి ఎక్కడ రాతపూర్వక ఆనవాళ్లయితే లేవు.

### పోషకాల పుట్ట...

వాస్తవానికి వెలగపండ్లు పోషకాల పుట్ట. తీపి, పులుపు రుచులతో ఉండే ఈ పండులో విటమిన్–సీ, పొటాషియం, ఫాస్పరస్ తదితర పోషకాలు మెండుగా ఉంటాయి. పలు రకాల ఆరోగ్య సమస్యలకు మందుగా పనిచేస్తుందని అంచనా.

## ఏ బిల్లునూ ఇష్టారాజ్యంగా మార్చకూడదు

**న్యూఢిల్లీ:** మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరును కేంద్ర ప్రభుత్వం మారుస్తున్న సంగతి తెలిసిందే. ఆ పథకానికి వికసిత్ భారత్ – జీ– రామ్– జీ (గ్యారెంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవిక మిషన్ (గ్రామీణ్)) పేరును పెట్టింది. దీనికి సంబంధించిన బిల్లును పార్లమెంటులో సోమవారం ప్రవేశపెట్టారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ ఎంపీలు నిరసన తెలిపారు. గ్రామీణ ఉపాధి హామీ పథకం స్థానంలో కొత్త బిల్లును తీసుకురావాలన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయంపై కాంగ్రెస్ సీనియర్ నేత ప్రియాంకా గాంధీ వాద్రా తీవ్రంగా స్పందించారు. ఈ బిల్లు చట్టాన్ని బలహీనపరుస్తుందని, వెంటనే వెనక్కి తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. ఎవరైనా వ్యక్తిగత అభిలాష, పక్షపాతం, స్వేచ్ఛ ఆధారంగా చట్టాలు చేయకూడదని ప్రియాంకా గాంధీ అన్నారు. గ్రామీణ ప్రజలకు ఉపాధి హామీ ఇచ్చే పథకాన్ని రద్దు చేసి కొత్త బిల్లుతో భర్తీ చేయడం అన్యాయమని ఆమె పేర్కొన్నారు. ఈ బిల్లు రైతులు, కార్మికులు, గ్రామీణ కుటుంబాల జీవనోపాధిని దెబ్బతీస్తుందని ఆమె హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ ఈ బిల్లుకు వ్యతిరేకంగా బలమైన నిరసన వ్యక్తం చేస్తోంది. గ్రామీణ ఉపాధి హామీ పథకం దేశంలోని కోట్లాది కుటుంబాలకు రక్షణ కవచం. దానిని బలహీనపరచడం ప్రజల హక్కులను హరించడం అవుతుందని పార్టీ నేతలు పేర్కొన్నారు. కాగా ఈ బిల్లుపై రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చ జరుగుతోంది.

**గాంధీ పేరు తొలగించడం అనైతికం: థరూర్ వ్యాఖ్యలు**

కాంగ్రెస్ ఎంపీ శశి థరూర్ ఈ నిరసనకు మద్దతు తెలిపారు. రాముడి పేరును రాజకీయ ప్రయోజనాల కోసం అపవిత్రం చేయొద్దు అంటూ కేంద్రాన్ని కోరారు. ప్రజల జీవనోపాధి కోసం రూపొందించిన పథకానికి పేరు మార్చడం అనైతికమని ఆయన పేర్కొన్నారు. ఉపాధి హామీ పథకం పేరు మార్చే నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని కాంగ్రెస్ నేతలు డిమాండ్ చేశారు. ప్రజల హక్కులను కాపాడే పథకాన్ని రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించరాదని స్పష్టం చేశారు. ఈ మేరకు పార్లమెంటులో మహాత్మా గాంధీ విగ్రహం ముందు కాంగ్రెస్ ఎంపీలు నిరసన చేపట్టారు. గ్రామీణ ఉపాధి హామీ పథకానికి పేరు మార్చడాన్ని వ్యతిరేకిస్తూ ర్యాలీ నిర్వహించారు. మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పేరును తొలగించి "జిరాంజీ"గా మార్చడాన్ని కాంగ్రెస్ నేతలు తీవ్రంగా ఖండించారు.

## ఆస్ట్రేలియా తరహాలో భారత్‌లోనూ కాల్పులు జరిగే అవకాశం..



ఆస్ట్రేలియాలోని సిడ్నీ బాండీ బీచ్‌లో జరిగిన ఉగ్రదాడి భారత్‌లో కలకలం రేపింది. ఈ దాడి నేపథ్యంలో దేశంలోని నిఘా వర్గాలు అన్ని రాష్ట్రాలను అప్రమత్తం చేశాయి. ముఖ్యంగా నూతన సంవత్సర వేడుకలు సమీపిస్తున్న తరుణంలో ఐసిస్ ప్రేరేపిత ఉగ్రవాదులు పలు ప్రాంతాలను లక్ష్యంగా చేసుకోవచ్చని హెచ్చరించాయి. ఆస్ట్రేలియాలో హనుక్కా పండగ మొదటి రోజున, 50 ఏళ్ల తండ్రి, 24 ఏళ్ల కొడుకు జరిపిన కాల్పుల్లో 16 మంది ప్రాణాలు కోల్పోయారు. నిందితులు సాజిద్ అక్రమ్, నవీద్ అక్రమ్‌లుగా గుర్తించారు. వీరు ఐసిస్ తీవ్రవాద భావజాలంతో ప్రభావితమయ్యారని ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ అల్బనీస్ స్వయంగా ధృవీకరించారు. విచారణలో ఈ తండ్రీకొడుకులు భారత పాస్‌పోర్టులపై ప్రయాణించినట్లు, గత నెల ఫిలిప్పీన్స్‌ను సందర్శించినట్లు తేలడం ఆందోళన కలిగిస్తోంది. ఈ పరిణామాల నేపథ్యంలో భారత నిఘా సంస్థలు (ఐబీ) భద్రతను కట్టుదిట్టం చేయాలని రాష్ట్రాలకు సూచించాయి. సిడ్నీ దాడిని ఒక ఉదాహరణగా చూపి, ఐసిస్ అనుబంధ గ్రూపులు ఆన్‌లైన్‌లో యువతను రెచ్చగొట్టే ప్రమాదం ఉందని అధికారులు భావిస్తున్నారు. ముఖ్యంగా దక్షిణ భారతదేశంలో ర్యాడికలైజేషన్ డ్రైవ్‌లు కొనసాగుతున్నాయని నివేదికలు చెబుతున్నాయి. ఇజ్రాయెల్–హమాస్ యుద్ధాన్ని కూడా ఉగ్రవాద సంస్థలు నియామకాలకు ఒక సాధనంగా వాడుకుంటున్నాయి. నూతన సంవత్సర వేడుకలకు భారీగా జనం తరలివచ్చే గోవా వంటి రాష్ట్రాలపై ప్రత్యేక దృష్టి సారించాలని నిఘా వర్గాలు తెలిపాయి. గతంలో ఫరీదాబాద్ కేంద్రంగా పనిచేసిన జైషే మహ్మద్ ప్రేరేపిత మాడ్యూల్ ఢిల్లీలో దాడికి పాల్పడిన విషయాన్ని అధికారులు గుర్తుచేస్తున్నారు. పోలీసులు ఏమాత్రం అజాగ్రత్తగా ఉన్నా ఉగ్రవాదులు దాడులకు తెగబడే ప్రమాదం ఉందని, అందుకే అప్రమత్తత అత్యవసరమని ఓ సీనియర్ అధికారి తెలిపారు.

## నేషనల్ హెరాల్డ్ కేసులో బిగ్ రిలీఫ్

**ఢిల్లీ :** నేషనల్ హెరాల్డ్ కేసులో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో కాంగ్రెస్ అగ్రనేతలు సోనియాగాంధీ రాహుల్ గాంధీలకు ఊరట దక్కింది. నేషనల్ హెరాల్డ్ కేసులో చార్జ్‌షీట్‌ను ఈడీ అధికారులు దాఖలు చేసిన విషయం తెలిసిందే. అయితే, ఈ కేసును పరిగణనలోకి తీసుకునేందుకు ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టు నిరాకరించింది. నేషనల్ హెరాల్డ్ కేసులో కొత్తగా నమోదైన ఎఫ్ఐఆర్‌తో వచ్చే సమస్యలను పరిగణనలోకి తీసుకోవడానికి ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టు నిరాకరించింది. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు దర్యాప్తు ఏ ఎఫ్ఐఆర్ ఆధారంగా విచారిస్తున్నారని ప్రశ్నించింది. కేవలం ఓ వ్యక్తి ఇచ్చిన ఫిర్యాదు మేరకు దర్యాప్తు జరుగుతోందని పేర్కొంది. ఈ కేసులో సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ఇతర నిందితులు ఈ దశలో ఎఫ్ఐఆర్ కాపీని పొందేందుకు అర్హులు కారని కూడా న్యాయస్థానం స్పష్టం చేసింది. అయితే, ఈ విషయంలో తదుపరి దర్యాప్తు కొనసాగించడానికి ఈడీ అధికారులకు అనుమతి ఇచ్చింది. ఈ కేసు బీజేపీ నేత సుబ్రమణియన్ స్వామి చేసిన ప్రైవేట్ ఫిర్యాదు, మేజిస్ట్రేట్ సమన్ల ఆదేశాలసారంగా పరిగణనలోకి తీసుకున్నట్లు ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టు ప్రస్తావించింది. ఎఫ్ఐఆర్ నుంచి కాదని ఈ క్రమంలో విచారణ చేపట్టలేమని స్పష్టం చేసింది.

## మోదీకి ఆ రెండు అంశాలు అసలే గిట్టవు



మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంజీఎన్ఆర్ఈజీఏ) పేరు మార్పుపై లోక్‌సభలో ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ అగ్రనాయకుడు రాహుల్ గాంధీ స్పందించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీకి రెండు అంశాలు అసలే గిట్టవని ఆయన అన్నారు. ఒకటి రాహుల్ గాంధీ ఆలోచనలు, రెండోది పేదల హక్కులంటే ఆయనకు ఇష్టం ఉండదని విమర్శించారు. గాంధీజీ గ్రామ స్వరాజ్యం ఆలోచనలకు ప్రతిరూపమే గ్రామీణ ఉపాధి హామీ పథకమని, అలాంటి పేరు మార్పు సముచితం కాదని అభిప్రాయపడ్డారు. ఈ పథకం పేరు మార్పు బిల్లు మహాత్మా గాంధీ ఆలోచనలకు అవమానమని ఆయన అభివర్ణించారు. 2014 నుంచి ఈ పథకాన్ని బలహీనపరిచేందుకు కుట్రలు జరుగుతున్నాయని మోదీపై విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పటికప్పుడు ఈ ప్రయత్నాలను వ్యతిరేకిస్తూ వస్తోందని పేర్కొన్నారు. ఇప్పుడు ఏకంగా ఆ పథకాన్ని పూర్తిగా తుడిచిపెట్టాలని చూస్తున్నారని ఆయన ఆరోపించారు.

# తెలంగాణ రైజింగ్ విజన్ ఆచరణ సాధ్యమేనా?

'తెలంగాణ రైజింగ్ – 2047' విజన్ డాక్యుమెంట్ నేల విడిచి సాము చేస్తోందా? లక్ష్యాలు ఘనంగానే పెట్టుకున్నా.. ఆచరణ లో సాధ్యాసాధ్యాలపై పలు సందేహాలు వ్యక్తమవుతున్నాయి. పది వ్యూహాలు... మూడు మూల స్థంభాలున్న ఈ విజన్ డాక్యుమెంట్‌లో 13 గేమ్ చేంజర్ ప్రాజెక్టులు కీలకం. భారత్ ఫ్యూచర్ సిటీ ముఖ్యమైంది. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఆ ప్రాజెక్టు కోసం కేసీఆర్ హయాంలో ఫార్మాసిటీ కోసం తీసుకున్న భూములకు అదనంగా మరికొంత చేర్చి సుమారు 30 వేల ఎకరాలు సిద్ధం చేశారు. శ్రీశైలం–నాగార్జున సాగర్ రహదారుల మధ్య ప్రాంతంలోని ఊళ్లలో ఏర్పడుతుంది. ఈ ప్రాజెక్టుకు ప్రధాన్యత ఇవ్వడం కోసం ఫ్యూచర్ సిటీలోనే పెట్టుబడుల సదస్సు కూడా నిర్వహించారు. కొత్తగా వచ్చే పరిశ్రమలు, స్కిల్ యూనివర్శిటీ, ఏఐ యూనివర్శిటీలు ఈ సిటీలో ఏర్పాటు చేయాలని సంకల్పించారు. అయితే బీఆర్ఎస్ మాత్రం సొంత రియల్ఎస్టేట్ ప్రయోజనాల కోసం రేవంత్ బృందం ఫ్యూచర్ సిటీని రంగంలోకి తీసుకు వచ్చిందని ఆరోపిస్తోంది. బీఆర్ఎస్ ప్రభుత్వం ఫార్మాసిటీ కోసం సేకరించినభూములను రైతులకు తిరిగి ఇచ్చేస్తామని ఎన్నికల సమయంలో ప్రచారం చేసిన కాంగ్రెస్ ఇప్పుడు వాటిని వివిధ పరిశ్రమలకు కేటాయించాలని నిర్ణయించుకుం ది. అయితే ఈ ఒక్క ప్రాజెక్టుతోనే హైదరాబాద్ న్యూయార్క్ లేదా డల్లాస్ వంటి అంతర్జాతీయ నగరాల స్థాయికి చేరుకుంటుందని భ్రమపె ట్టడం అంత మంచిది కాదు. అయితే హైదరాబాద్ పరిసరా ల్లోని మరో 27 మున్సిపాల్టీలను, గ్రామ పంచాయతీలను విలీనం చేయాలని ప్రభుత్వం తలపెట్టిన నేపథ్యంలో ఫ్యూచర్ సిటీకి మరింత ప్రాధాన్యత వచ్చే అవకాశం ఉంటుంది. గేమ్ ఛేంజర్ ప్రాజెక్టులలో మూసీ పునరుద్ధరణ కూడా ఒకటి. గ్లోబల్ సమ్మిట్ ప్రచార ప్రకటనలో ఒక గ్రాఫిక్ చిత్రాన్ని ప్రదర్శించారు.అందులో నగరంలోని వివిధ నిర్మాణాలు అద్భుతంగా కనిపిస్తాయి. మూసీ ప్రాజెక్టు ఊహాచిత్రం కూడా ఉంటుంది. కాని వేల కోట్ల వ్యయం అయ్యే ఈ ప్రాజెక్టుకు కొన్ని అడ్డంకులు ఉన్నాయి. అవన్నీ క్లియర్ అయితే పరిశుభ్రమైన వాతావరణం, నది పూర్తిగా క్షాళన జరిగితే హైదరాబాద్ కు నిజంగానే ఒక హారంగా ఇది ఉంటుంది. డ్రై పోర్టు, దాన్నుంచి కృష్ణపట్నం వరకు 12 లైన్ల ఎక్స్‌ప్రెస్ హైవే, బెంగుళూరు, అమరావతి మీదుగా చెన్నైకి హైదరాబాద్ నుంచి బుల్లెట్ ట్రైన్ కారిడార్లు ఏర్పాటు కావాలని ఈ విజన్ డాక్యుమెంట్ లక్షించింది. ఫ్యూచర్ సిటీ నుంచి మచిలీపట్నం ఓడరేవు వరకు గ్రీన్ ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే కూడా ఈ ప్రతిపాదనలలో ఉంది. దాదాపు పదేళ్ల క్రితం ముంబై నుంచి అహ్మదాబాద్ కు బుల్లెట్ రైలు నడపడం కోసం ఒక కారిడార్ నిర్మిస్తున్నారు. అది ఇంకా పూర్తి కాలేదు. అయినా దేశవ్యాప్తంగా ఈ బుల్లెట్ రైళ్ల డిమాండ్ ఉంది. కొన్ని రాష్ట్రాలు అయితే వచ్చే రెండు, మూడేళ్లలోనే బుల్లెట్ రైళ్లు వచ్చేస్తాయన్నట్లు ప్రజలను మభ్యపెట్టే యత్నం చేస్తున్నాయి.దేశం అంతటా ఇవి ఏర్పాటు కావాలంటే లక్షల కోట్ల నిధులు అవసరమవుతాయి. వచ్చే దశాబ్దాలలో సాంకేతిక పరిజ్ఞానం ఇంకా బాగా మెరుగైతే, అప్పుడు వేగంగా ఈ బుల్లెట్ రైళ్లు సాకారం అవుతాయేమో తెలియదు. ఔటర్ రింగ్ రోడ్డు, రీజినల్ రింగ్ రోడ్డుకు మధ్య ప్రాంతంలో మాన్యుఫ్యాక్చర్ రంగాన్ని అభివృద్ది చేయాలని ఈ విజన్ లో తెలిపారు. వీటికి అనుసంధానంగా రేడియల్ రోడ్లు నిర్మిస్తారు. రీజినల్ రింగ్ రైల్వే, ఇంటిగ్రేటెడ్ టౌన్ షిప్స్, గ్రీన్ ఎనర్జీ హబ్స్ వంటివాటిని కూడా ప్లాన్ చేయవలసి ఉంటుంది. ఇవన్నీ చూస్తే హైదరాబాద్ కేంద్రంగానే ఈ విజన్ డాక్యుమెంట్ అధికంగా ఉన్నట్లు అనిపిస్తుంది. హైదరాబాద్ మరింత విస్తరిస్తే ప్రభుత్వ పాలన ఎంత సమర్థంగా ఉంటుందన్నది అప్పుడే చెప్పలేం. అయితే మూడు జోన్ల రాష్ట్రంగా మార్చాలని యోచిస్తున్నారు.ఈ గేమ్ ఛేంజర్ ప్రాజెక్టులకు ఎంత వ్యయం అవుతుందన్న దానిపై అంచనాలు ఎప్పటికప్పుడు మారిపోతుంటాయి. మరో వైపు 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థను సాధించాలన్నది మరో లక్ష్యంగా ఉంది. ప్రస్తుతం డాలర్ విలువ 90 రూపాయలు ఉంది. వచ్చే ఇరవై,పాతికేళ్లలో ఇది ఏ స్థాయికి పెరుగుతుందో ఊహించలేం. ఈ రకంగా చూస్తే ఈ లక్ష్యం సాధన అంత తేలిక కాదు. కాకపోతే రాష్ట్రాలు ప్రచారం కోసం ఈ అంకెలను చెబుతున్నట్లు అనిపిస్తుంది. ప్రభుత్వం సులభతర విధానాలు, డిజిటల్ పాలన, నాలెడ్జ్ హబ్, పెట్టుబడిదారుల ప్రత్యేక నిధి, వాటర్ గ్రిడ్, భూగర్భ డ్రైనేజీ, చెరువుల పునరుద్దరణ, వచ్చే వందేళ్ల వరకు హైదరాబాద్ కు నీటి కరువు లేకుండా చూడడం వంటి వ్యూహాలను అమలు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. ఆర్థికాభివృద్ధి, సమ్మిళిత అభివృద్ధి, సుస్థిర అభివీద్ది అనేవాటిని మూల స్తంభాలుగా చేసుకుని పనిచేస్తామని తెలిపారు.ఇవన్నీ చదవడానికి బాగానే ఉండవచ్చు. ఒక ఉదాహరణ చూస్తే ఆదిలాబాద్, వరంగల్, నిజామాబాద్, పెద్దపల్లి, కొత్తగూడెం లలో కొత్త విమానాశ్రయాలను ప్రతిపాదించారు. ప్రస్తుతం దేశంలో కొత్తగా నిర్మించిన వాటిలో సుమారు నలభై ఎయిర్ పోర్టులకు డిమాండ్ లేదని వార్తలు సూచిస్తున్నాయి. అయినా హైదరాబాద్ చుట్టూరా కొత్తగా ఈ ఎయిర్ పోర్టులు ఎప్పటికి వస్తాయో, అవి ఎంతవరకు బాగా నడుస్తాయో తేలడానికి చాలా సమయం పట్టవచ్చు. ఈ విజన్ డాక్యుమెంట్ లో ప్రస్తుతం రాష్ట్రానికి ఉన్న అప్పు, 2047 నాటికి ఎంత మొత్తం అవుతుంది? లేదా ఎంత రుణం తీర్చగలుగుతారు? ఆర్థిక వనరులు ఎలా మెరుగు అవుతాయి? మొదలైనవాటిపై అంచనాలు వేయకుండా ఎన్ని విజన్ డాక్యుమెంట్లు రాసుకున్నా ప్రజలకు ఒరిగేదేమీ ఉండకపోవచ్చు. గతంలో ఉమ్మడి ఏపీలో చంద్రబాబు నాయుడు సీఎంగా ఉన్నప్పుడు విజన్ 2020 డాక్యుమెంట్ అంటూ భారీ హడావుడి చేశారు. అతిశయోక్తులతో అంకెల గారడి చేశారు.కాని వాటిలో ఒక్క లక్ష్యం అయినా నెరవేరిందని చెప్పలేని పరిస్థితి. ఐదేళ్లకోసారి జరిగే ఎన్నికలలో ఫలితాలు ఎలా ఉంటాయో ఎవరూ ఊహించలేరు.ప్రస్తుత ప్రభుత్వమే కొనసాగినా, కొత్త ప్రభుత్వం వచ్చినా, ఎప్పటికప్పుడు కొత్త, కొత్త ఆలోచనల మధ్య ఈ విజన్ డాక్యుమెంట్లను ప్రభుత్వాలు పట్టించుకోవడం కూడా పెద్దగా ఉండకపోవచ్చు.ఏది ఏమైనా పాలకులకు ప్రచారానికి, ఆశల పందిరి వేసి ప్రజలను మభ్యపెట్టడానికి ప్రస్తుతానికి ఈ విజన్ డాక్యుమెంట్లు పనికి రావచ్చేమో!

# అక్కరకు కాని సంక్షేమ పథకాలు

**మెదక్ :** రెండు విడతల్లో జరిగిన పంచాయతీ ఎన్నికల్లో మెజార్టీ సీట్లను హస్తగతం చేసుకున్నామని అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు పైకి చెబుతున్నా, అంతర్గతంగా మాత్రం ఆందోళన చెందుతున్నారు. పంచాయతీ పోరులో బీఆర్ఎస్ గ్రాఫ్ అనూహ్యంగా పెరగడం, రెండు వేలకు పైగా సర్పంచ్ స్థానాలు గెలుచుకోవడంతో కాంగ్రెస్ నాయకుల్లో అంతర్మ థనం మొదలైంది. అనుకున్న లక్ష్యానికి ఎందుకు చేరుకోలేపో యామనే అంశంపై కాంగ్రెస్ పార్టీ దృష్టి సారించిందిడీసీసీ అధ్యక్షులు, పార్టీ నాయకులు, క్షేత్రస్థాయిలోకి వెళ్లి సీరియస్ గా పనిచేయలేదని.. అసంతృప్తులను, అసమ్మతిని బుజ్జగించి దారిలోకి తీసుకురావడంలో డీసీసీ అధ్యక్షులతో పాటు ఎమ్మెల్యేలు, ఎంపీలు, పార్టీ ఇన్‌చార్జ్‌లు, మండల పార్టీ నాయకులువిఫలమయ్యారనే విమర్శలు వినిపిస్తున్నా యి. రెబల్స్‌ను బుజ్జగించి.. పోటీ నుంచి తప్పించకుండా వదిలేయడం వల్లే పంచాయతీ పోరులో అనుకున్న లక్ష్యం సాధించలేకపోయామనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.ఈ పరిస్థితి వల్లే ఓట్లు బాగా చీలి బీఆర్ఎస్, బీజేపీ లాభపడ్డాయి అని అంటున్నారు. అంతేకాకుండా ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమం, అభివృద్ధిని ప్రజలకు వివరించడంలోనూ వెనకబడిపోయినట్లుగా కాంగ్రెస్ నేతలు గుర్తించినట్లుగా గాంధీభవన్ వర్గాలు చెబుతున్నాయి. అయితే 70 నుంచి 80 శాతం వరకు సర్పంచ్‌లను గెలుచుకుంటామని కాంగ్రెస్ పార్టీ మొదటి నుంచి చెబుతున్న విషయం తెలిసిందేకానీ, రెండు విడతల్లో 8,555 గ్రామాల్లో ఎన్నికలు జరుగగా కాంగ్రెస్ పార్టీ 4,579 పంచాయతీల్లో మాత్రమే విజయం సాధించింది. ఇక బీఆర్ఎస్ 2,357, బీజేపీ 457, ఇతరులు 1,162 సర్పంచ్ స్థానాల్లో గెలుపొందారు. రెండు విడతల్లో వచ్చిన ఫలితాలు మూడో విడతలో పునరావృతం కాకుండా జగ్రత్తపడా ల్సిన అవసరం ఉందని, అందుకు ప్రతి నాయకుడు అప్రమత్తంగా ఉండాలని గాంధీభవన్ నుంచి డీసీసీ అధ్యక్షులు, స్థానిక నాయకులకు ఆదేశాలు వెళ్లినట్లుగా తెలిసింది. ఇదే పరిస్థితి కొనసాగితే, త్వరలోనే పార్టీపరంగా జరిగే ఎంపీటీసీ, జెడ్పీటీసీ, మున్సిపల్, కార్పోరేషన్ల ఎన్నికల్లో నష్టం



జరుగుతుందని పార్టీ పెద్దలు హెచ్చరిక కూడా చేస్తున్నారు. బీఆర్ఎస్ పార్టీ వెయ్యిలోపే సర్పంచ్‌లు గెలుస్తుందని కాంగ్రెస్ నేతలు మొదటి నుం చి భావించారు. కానీ, ఫలితాలు చూస్తే ఆశ్చర్యపడాల్సిన పరిస్థితి వచ్చిందని వారు చెబు తున్నారు. చాలా గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీకి బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులు గట్టిపోటీ ఇచ్చారని గాంధీభవన్ వర్గాలు చెబుతున్నాయి. కాంగ్రెస్ అభ్యర్థుల తరపున మం త్రులు, కొందరు ఎమ్మెల్యేలతో పాటు డీసీసీ నాయకుల్లో కొందరు పనిచేసినా.. మరికొందరు పెద్దగా దృష్టి సారించలేదని, అందుకే సగం స్థానాలకే పరిమితం కావాల్సి వచ్చిందని గాంధీభవన్ వర్గాలు చెబుతున్నాయి.రాష్ట్ర ప్రభుత్వం పేదలకు సన్న బియ్యం, ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచిత కరెంట్, రూ. 500లకే గ్యాస్ సిలిండర్ లాంటి సంక్షేమ పథకాలు అందజేస్తున్నా ఫలితాలు ఆశించిన మేర ఫలితాలు రాలేదనే చర్చ జరు గుతోంది. మరోవైపు బీఆర్ఎస్ స్థానిక క్యాడ ర్ పంచాయతీ ఎన్నికలను సవాల్‌గా తీసుకుని.. కాంగ్రెస్‌కు ధీటుగా పనిచేసి 2 వేలకు పైగా సర్పంచ్‌లను గెలిపించుకున్నారని చర్చ జరుగుతోందిబీజేపీ కూడా ఊహించని విధంగా ఫలితాలను సాధించుకుంది. రెండు విడతలు కలిపి 457 పంచాయతీలు గెలవడంపై ఆ పార్టీ రాష్ట్ర నాయకత్వమే ఆశ్చర్యం వ్యక్తం చేస్తోంది. ఇక స్వతంత్రులు కూడా 1,162 గెలవడం అధికార పార్టీని మరింత ఆందోళనకు గురిచేస్తున్నది.

# రైస్ మిల్లులపై కొరవడిన నిఘా

**నిజామాబాద్ :** కామారెడ్డి జిల్లా బీర్కూర్ నసుల్లాబాద్ మండలంలోని రైస్ మిల్లులపై సంబంధిత అధికారుల నిఘా కరువైంది. ఏకంగా బయట నుంచి ఆటోలో బియ్యం, నూకలు రావడం పట్ల తర్వాత చర్చనీ అంశంగా మారింది. కాగా మధ్యాహ్నం వేళలో ఈ ఆటో రైస్ మిల్ లోకి రాగా అధికారులకు సమాచారం ఇచ్చిన అధికారులు రైస్ మిల్లర్లకు వత్తాసు పలికి కాలయాపన చేసి రాత్రి వరకు ఎలాంటి కేసు నమోదు చేయకపోవడం రైస్ మిల్లు సీజ్ చేయకపోవడం బట్టి చూస్తే అధికారులు రైస్ మిల్లర్లకు ఏ మేరకు వత్తాసు పలుకుతున్నారు ఇట్టే అర్థమవుతుంది రైస్ మిల్లర్లకు పరోక్షంగా వత్తాసు పలుకుతున్నారని అక్రమ దందా చేయడానికి చర్చించుకుంటున్నారు.ఏదైనా సంఘటన జరిగితే వెంటనే స్పందించే అధికారులు అక్కడున్నక్కడున్నాం ఎలక్షన్ డ్యూటీలో ఉన్నామంటూ కాలయాపన చేసి రైస్ మిల్లర్లకు పరోక్షంగా వత్తాసు పలికి ఈ సంఘటన నీరుగారిచేందుకు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం. ఏదైనా రైస్ మిల్లులో బయటనుంచి ఒక్క ఎత్తు వచ్చిన దానిని వెంటనే సీజ్ చేయాల్సిన సంబంధిత అధికారులు పూర్తిస్థాయిలో కాలయాపన చేసి రేపు మాకు అంటూ ఏదో వచ్చాం వెళ్ళాం అనే చందంగా మార్చారని సమాచారం. నసురుల్లాబాద్, బీర్కూరు రైస్ మిల్లులపై అనేక కథనాలు వచ్చిన అధికారులు



నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించారని, దీంతో రైస్ మిల్లల్లో అక్రమాలు అనేకంగా చోటు చేసుకుంటున్నాయి. అక్రమ దందా దర్జాగా కొనసాగుతున్న సంబంధిత క్షేత్రస్థాయి అధికారులు, జిల్లా స్థాయి అధికా రులు ఇటువైపు కన్నెత్తి చూడకపోవడం వెనుక అసలు మతల అర్థమవుతుందని ఆయా మండలాల వాసులు చర్చించుకుంటున్నారు బయటనుంచి వచ్చిన ఆటోలో సుమారు పాతికకు పైగా సంచుల్లో బియ్యం నూకలు ఉండగా అధికారులు బయటకు వెళ్లి సాయంత్రం వచ్చేలోపు సంచులు తారుమారు కావడంతో పాటు మొత్తం నూకలు ఉన్నట్లు రైస్ మిల్లులో తారుమారు జరిగాయని ఆరోపణలు ఉన్నాయి. ముందుగా రెవెన్యూ అధికారులు సీజ్ చేస్తామని చెప్పి కామారెడ్డి నుంచి ఉన్నతాధికారులు వస్తున్నారని కాలయాపన చేయడం వెనుక అసలు మతల ఏంటని పలువురు ప్రశ్నిస్తున్నారు.దీనిని బట్టి చూస్తే రైస్ మిల్లులో అక్రమాలు ఏ మేరకు జరుగుతున్నాయో అధికారులు ఎలాంటి నిఘా వేశారో ఇట్టే అర్థమవుతుందని తెలుస్తోంది. ఇప్పటికైనా నసురుల్లాబాద్ బీర్కూరు రైస్ మిల్లులపై ప్రత్యేక టీం ద్వారా ఏర్పాటు చేస్తే అసలు వాస్తవాలు బహిర్గతం అవుతాయని అక్రమాలు జరిగిన రైస్ మిల్లులను సీజ్ చేయడం కేసులు నమోదు చేయకపోవడం వెనుక ఆంతర్యం ఏమిటని కంచే చేను మేసిన చందంగా సంబంధిత అధికారులు వ్యవహరిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి.బయటనుంచి ఆటోలో ఒక్క గింజ కూడా వస్తే రైస్ మ్మి చర్యలు తీసుకుంటున్నామన్న అధికారులు ఎలాంటి చర్యలు తీసుకున్నారు అని సంఘటన జరిగి ఒకరోజు గడిచిన కాలయాపన చేశారని తప్ప ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు ఈ సంఘటనపై చర్యలు తీసుకుంటారా చూసి చూడనట్లు వ్యవహరిస్తూ ఆయా మండలాల్లో రైస్ మిల్లులలో అక్రమాలు జరిగేలా వత్తాసు పలుకుతారా వేచి చూడాలని ఆయా మండలాల వాసులు అభిప్రాయపడుతున్నారు.

## ప్రధాని మోదీతో భేటీ విషయాలను లీక్ చేసిందెవరు

-మొదటిపేజీ తరువాయి

ఎవరో కావాలనే ఈ విషయాలను లీకు చేశారని ఫైర్ అయ్యారు. ఈ సమావేశంలో ప్రస్తావించిన అంశాలను బయటకు చెప్పొద్దని మోదీ చెప్పారని గుర్తుచేశారు కిషన్‌రెడ్డి. కానీ మీటింగ్‌లో జరిగిన విషయాలను బయటకు ఎవరు ఎందుకు చెప్పారని మండిపడ్డారు. వారెవరో చెబితే వారిపైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రధాని మోదీ మీటింగ్‌లో సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండాలని మాత్రమే చెప్పారని పేర్కొన్నారు. తెలంగాణలో బీజేపీని మరింతగా బలోపేతం చేయాలని మోదీ కోరారని అన్నారు. దక్షిణాది నుంచి ఇప్పటివరకు ఇద్దరు ఉపరాష్ట్రపతులు అయ్యారని కిషన్‌రెడ్డి గుర్తుచేశారు.

**రాహుల్‌గాంధీపై కిషన్‌రెడ్డి షాకింగ్ కామెంట్స్..**

ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీపై కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి షాకింగ్ కామెంట్స్ చేశారు. ప్రధాని మోదీపై రాహుల్‌గాంధీ చేసిన వ్యాఖ్యలు సరికాదని అన్నారు. ఆయన అనైతికంగా మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. ప్రధాని మోదీ స్థాయిని తగ్గించేలా రాహుల్ వ్యాఖ్యలు ఉన్నాయని మండిపడ్డారు. రాహుల్‌గాంధీ విపక్ష నేతగా ఉండటం దురదృష్టకరమని కిషన్‌రెడ్డి విమర్శించారు.

## మా ఆదివాసీ దేవుళ్ల జోలికొస్తే ఊరుకునేది లేదు

-మొదటిపేజీ తరువాయి

తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు జరుగుతున్నాయని మండిపడ్డారు. ఇలాంటి వాటిని తాము సహించేది లేదని స్పష్టం చేశారు. ఇళ్ల విషయంలో బీఆర్ఎస్ నాయకులు కావాలని తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణలో రెండు విడతల్లో ఇప్పటి వరకు 8,566 పంచాయతీల్లో ఎన్నికలు విజయవంతంగా పూర్తయ్యాయని అన్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చాటిందని ఆమె అన్నారు. గ్రామాలకు పూర్తిస్థాయి నిధులు అందాలనే ఉద్దేశంతో ఎన్నికలు నిర్వహించినట్లు తెలిపారు. బీసీ కులగణన ఆధారంగా 42 శాతం రిజర్వేషన్ లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వంపై పోరాటం కొనసాగుతూనే ఉంటుందని అన్నారు. పదేళ్లు అధికారంలో ఉండి పది ఇళ్లయినా ఇవ్వలేదని బీఆర్ఎస్ పార్టీని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం గత ఏడాదిన్నర కాలంలో కొన్ని వేల ఇళ్లను ఇచ్చిందని అన్నారు. మహిళలకు చీరలు, మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు, పేద పిల్లలకు గ్రూప్–1, గ్రూప్–2 ఉద్యోగాలు వస్తే కొందరికి కళ్లమంటగా మారిందని విమర్శించారు. కొంతమంది నీచమైన రాజకీయం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## పంచాయతీ పోరులో కోవర్టుల గుబులు

-మొదటిపేజీ తరువాయి

చెందుతున్నారు. ఈ ప్రాంతాల్లో ఇదీ పరిస్థితి : ప్రస్తుత పంచాయతీ ఎన్నికల్లో గడిచిన రెండు దశల్లో పలు పంచాయతీల్లో జరిగిన తీరును గమనిస్తే కోవర్టుల ప్రభావం స్పష్టమవుతోంది. చందుర్తి గ్రామ పంచాయతీకి రెండో విడతలో ఎన్నికలు జరిగాయి. సర్పంచి పదవికి ఇద్దరు బీజేపీ మద్దతుదారులు పోటీపడ్డారు. పార్టీ ఒక్కరికే మద్దతు ప్రకటించడంతో రెండో వ్యక్తిని కాంగ్రెస్ పార్టీ బలపర్చింది. చివరికి ఇద్దరిలో కాంగ్రెస్ మద్దతుదారుడే విజయం పొందారు. రుద్రంగిలో ప్రస్తుత పంచాయతీ పోరులో బీఆర్?ఎస్ మద్దతున్న ఇద్దరు మాజీ ఎంపీటీసీలు సర్పంచి పదవి కోసం బరిలో నిలిచారు. మాజీ ఎంపీపీ అభ్యర్థికి పార్టీ మద్దతు తెలపడంతో, ప్రత్యర్థిని కాంగ్రెస్ బలపర్చింది. ఫలితాల్లో బీఆర్?ఎస్ మద్దతుదారు ఓటమి చెందారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో మూడో విడతలో ఎన్నికలు జరగనున్నాయి. ఇక్కడ ఏకంగా పదిమంది పోటీలో పాల్గొంటున్నారు. అందులో కాంగ్రెస్? నుంచి ఇద్దరు, బీఆర్ఎస్ మరో ఇద్దరు రెబల్స్ బరిలో నిలిచారు. మరి ఇక్కడి ఫలితాలు ఎలా ఉంటాయోనన్న ఆసక్తి రేపుతోంది. ఫిరాయింపులు జరిగిన చోటే : సమాచారాన్ని చేరవేసే కోవర్టులు ఎవరని తెలయనప్పటికీ కొందరిపై అనుమానించాల్సిన పరిస్థితులు నెలకొంటున్నాయి. ఎన్నికల నోటిఫికేషన్?లో పంచాయతీలో రిజర్వేషన్? ప్రకటించిన తర్వాత, కొన్ని ప్రాంతాల్లో ఎన్నికల ఉత్తర్వులు వెల్లువడిన తర్వాత రెండు ప్రధాన పార్టీలైన బీఆర్?ఎస్, కాంగ్రెస్?లోనే పార్టీ ఫిరాయింపులు అధికంగా సాగాయి. ముఖ్యంగా మండల కేంద్రాలు, మేజర్? గ్రామపంచాయతీల్లో ఎక్కువగా జరిగాయి. ఇలాంటి చోట్ల ఆయా పార్టీల నుంచి సర్పంచి అభ్యర్థులుగా ఒకరికి మించి ఎక్కువమంది నామినేషన్లు దాఖలు చేశారు.

కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల రెబల్స్ మధ్య గట్టిపోటీ ఉన్న పంచాయతీల్లో, అక్కడ పోటీ చేస్తున్న ఇతర అభ్యర్థులు ఎవరు ఎవరికి మద్దతు తెలుపుతున్నారో అర్థంకాక గందరగోళానికి గురవుతున్నారు. ప్రత్యర్థులకు ఒక పార్టీ నుంచి మరో పార్టీ గూటికి చేరిన వారు సమాచారమిస్తున్నారా? తమ వర్గంలో ఉన్నవారే ఇస్తున్నారా? అనుకుంటూ అభ్యర్థులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు.

మరోవైపు మూడో విడత పంచాయతీ పోరుకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. ఇప్పటికే ఎన్నికల సిబ్బంది ఆయా కేంద్రాల నుంచి పోలింగ్ సామాగ్రితో ఓటింగ్ జరిగే గ్రామాలకు బయలుదేరారు. రేపు ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభం అవుతుంది. మధ్యాహ్నం ఒంటి గంట వరకు పోలింగ్ నిర్వహిస్తారు. ఒంటిగంట వరకు లైన్?లో ఉన్న వారికి కూడా ఓటు వేసే అవకాశం కల్పిస్తారు. మధ్యాహ్నం 2 గంటల నుంచి కౌంటింగ్ ప్రారంభిస్తారు. అన్ని వార్డుల ఫలితాలు, సర్పంచ్ ఫలితాలను కౌంటింగ్ పూర్తి కాగానే ప్రకటిస్తారు. వీలైతే ఉప సర్పంచ్ ఎన్నిక కూడా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు.

## 9 కేంద్రీయ, 16 నవోదయ విద్యాలయాలను మంజూరు చేయండి

-మొదటిపేజీ తరువాయి

రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేయనున్నట్టు వివరించారు. ఈ స్కూల్స్‌తో ప్రత్యక్షంగా, పరోక్షంగా 4 లక్షల మంది విద్యార్థులకు మెరుగైన విద్య అందుతుందని నిర్మలా సీతారామన్‌కు రేవంత్ తెలిపారు. ఈ స్కూల్స్ నిర్మాణం, ఇతర విద్యా సంస్థల ఏర్పాటుకు 30 వేల కోట్ల రూపాయల వ్యయమవుతుందని వివరించారు. ఈ స్కూల్స్ కోసం తీసుకునే రుణాలను ఎస్ఆర్బీఎం నుంచి మినహాయించాలని కేంద్ర ఆర్థికమంత్రిని కోరారు.



**సానకూలంగా స్పందించిన ధర్మేంద్ర ప్రదాన్**

తర్వాత కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను కలిసిన రేవంత్ యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటుకు సహకరించాలని కోరారు. హైదరాబాద్‌కు ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ మంజూరు చేయాలని కోరారు. ఐఐఎం ఏర్పాటుకు అవసరమైన 200 ఎకరాల భూమిని ఇప్పటికే గుర్తించినట్లు కేంద్ర మంత్రికి తెలిపారు. వెంటనే తరగతులు ప్రారంభించడానికి ట్రాన్సిట్ క్యాంపస్ కూడా సిద్ధంగా ఉందని రేవంత్ రెడ్డి కేంద్రమంత్రికి వివరించారు. ఐఐఎం ఏర్పాటుకు అనుమతులు మంజూరు చేస్తే అవసరమైన వసతులు కల్పిస్తామని తెలిపారు.

తెలంగాణలో పెరిగిన జిల్లాల సంఖ్యకు అనుగుణంగా 9 కేంద్రీయ విద్యాలయాలు, 16 జవహర్ నవోదయ విద్యాలయాలను మంజూరు చేయాలని కేంద్ర మంత్రిని ముఖ్యమంత్రి కోరారు. ఆయా కేంద్రీయ విద్యాలయాలు, జవహర్ నవోదయ విద్యాలయాల ఏర్పాటుకు అవసరమైన స్థలం, ఇతర వసతులు కల్పించడానికి సిద్ధంగా ఉన్నట్టు వివరించారు. సానకూలంగా స్పందించిన ధర్మేంద్ర ప్రదాన్ యంగ్ ఇండియా స్కూల్స్ ప్రాజెక్టు డీపీఆర్ పంపాలని రేవంత్‌కు చెప్పారు. డీపీఆర్?ను పరిశీలించిన తర్వాత నిర్ణయం తీసుకుంటామని ప్రదాన్ చెప్పినట్టు ఆయనతో భేటీ తర్వాత ముఖ్యమంత్రి వివరించారు.

**సీఎం దూరదృష్టిని అభినందిచిన సోనియా గాంధీ**

కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీని రేవంత్ రెడ్డి కలిశారు. పార్లమెంటుకు వచ్చే ముందు సోనియాతో భేటీ అయ్యారు. తెలంగాణ రైజింగ్ విజన్ డాక్యుమెంట్‌ను సోనియాకు అందించిన సీఎం రెండేళ్లుగా అమలవుతున్న పథకాలు, పనులను వివరించారు. సీఎం దూరదృష్టిని సోనియా అభినందించారని సీఎంవో తెలిపింది.

# అధికారుల నిర్లక్ష్యానికి అంబేద్కర్ సాక్షిగా నిరసన!

**సామాన్యుడి అస్త్రం హుజురాబాద్ :** నిద్రమత్తులో విద్యాశాఖ ఉన్నతాధికారులు విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం హుజురాబాద్ ఎంఈఓపై చర్యలు తీసుకోని దగా ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం పేరు చెప్పుకుని అధికారులకు కొమ్ముకాస్తున్న పాలన పాఠాలు చెప్పకుండా జీతాలు తీసుకున్న ఉపాధ్యాయుడిపై చర్యలు ఎక్కడ? ఇప్పటికైనా స్పందించకపోతే ఉద్యమం ఉద్ధృతం పోస్టర్ పోరు తప్పదు! ఆల్ ఇండియా స్టూడెంట్స్ బ్లాక్ తెలంగాణ రాష్ట్ర కన్వీనింగ్ కమిటీ సభ్యుడు కొలుగూరి సూర్యకిరణ్ విద్యార్థుల భవిష్యత్తును గాలికి వదిలేసిన విద్యాశాఖ అధికారుల నిర్లక్ష్య వైఖరికి నిరసనగా హుజురాబాద్ పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా స్టూడెంట్స్ బ్లాక్ తెలంగాణ రాష్ట్ర కన్వీనింగ్ కమిటీ సభ్యుడు కొలుగూరి సూర్యకిరణ్ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇది ప్రజల కోసం పనిచేసే ప్రభుత్వం కాదని, అధికారుల తప్పులను కాపాడే దగా ప్రభుత్వం అని మండిపడ్డారు. హుజురాబాద్ మండల విద్యాశాఖలో జరుగుతున్న అక్రమాలపై ఫిర్యాదులు చేసినా, చర్యలు లేకపోవడం వెనుక పెద్దల ఆశీస్సులే కారణమని ఆరోపించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందాల్సిన సమయంలో, హుజురాబాద్ ఎంఈఓ మరియు గణితం బోధించాల్సిన గోపాల్ రెడ్డి అనే ఉపాధ్యాయుడు కుమ్మక్కై తరగతులను ఖాళీ చేసి కార్యాలయాల్లో కుర్చీలు వేడెక్కిస్తున్నారని ఘాటుగా విమర్శించారు. పుస్తకాలు చేతుల్లో ఉండాల్సిన విద్యార్థులకు నిరాశ మాత్రమే మిగిలిందన్నారు. పాఠాలు చెప్పని ఉపాధ్యాయుడు, రెండు సంవత్సరాలుగా ప్రభుత్వ ధనం లక్షల్లో జీతాల రూపంలో దోచుకున్నాడని ఆరోపించారు. ఇది విద్యాశాఖలో సాగుతున్న బహిరంగ దోపిడీకి నిదర్శనం అని అన్నారు. జిల్లా కలెక్టర్, విద్యాశాఖ డైరెక్టర్ స్థాయి వరకు ఫిర్యాదులు చేసినా స్పందన లేకపోవడం చూస్తుంటే, అక్రమాలను కప్పిపుచ్చే కుట్ర స్పష్టంగా కనిపిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరవాలని, హుజురాబాద్ ఎంఈఓతో పాటు గోపాల్ రెడ్డిని వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఈ పోరాటాన్ని వీధి వీధికి తీసుకెళ్లి, అధికార దుర్వినియోగంపై పోస్టర్ యుద్ధం, దశలవారీ ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. అవసరమైతే స్వయం ప్రతిపత్తి కలిగిన సంస్థలు, న్యాయస్థానాలను ఆశ్రయించి ప్రభుత్వాన్ని నిలదీస్తామని స్పష్టం చేశారు. అంబేద్కర్ ఆశయాలకు విరుద్ధంగా సాగుతున్న ఈ అన్యాయ పాలనపై ప్రజలంతా




ప్రశ్నించాల్సిన సమయం ఆసన్నమైంది అని కొలుగూరి సూర్యకిరణ్ పిలుపునిచ్చారు

# మహాశివరాత్రి జాతరకు ఘన సిద్ధతలు

**మత్యగుండం వద్ద భక్తుల భద్రతే లక్ష్యంగా ముమ్మర ఏర్పాట్లు**
**అద్యక్షులు టీ. అప్పారావు**

**సామాన్యుడి అస్త్రం అల్లూరి:** అల్లూరి సీతారామరాజు జిల్లా హుకుంపేట మండలం మఠం పంచాయతీ మత్యగుండం దేవస్థానం మహాశివరాత్రి మహా జాతర ఉత్సవాలు సమీపిస్తున్న నేపథ్యంలో మత్యగుండం ప్రాంతంలో ఏర్పాట్లు జోరుగా సాగుతున్నాయి. సంఘ అధ్యక్షుల టి.అప్పారావు ఆధ్వర్యంలో సభ్యులు సమన్వయంతో పనిచేస్తూ ఉత్సవాల నిర్వహణకు అవసరమైన పనులను వేగవంతం చేశారు. గత ఆదివారం హుండీ లెక్కింపుతో ప్రారంభమైన ఏర్పాట్లు, శని%–%ఆదివారాల సెలవులను సద్వినియోగం చేసుకొని మరింత విస్తృతంగా కొనసాగాయి. భక్తులకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించాలనే లక్ష్యంతో గుండం పరిసర ప్రాంతాల్లో విస్తృతంగా శుభ్రతా కార్యక్రమాలు చేపట్టారు. పరిసరాల శుభ్రత భద్రతకు పెద్దపీట మండపం పైభాగానికి అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించడం, రోడ్డుకు ఇరు వైపులా ఉన్న తుప్పలు, చెత్తను పూర్తిగా తొలగించడం వంటి పనులు నిర్వహించారు. అలాగే గుండం బ్రిడ్జి ఎగువ భాగంలో గెడ్డలో ఎవరూ దిగకుండా ఉండేందుకు భద్రతా చర్యగా ముళ్ల తుప్పలను ఏర్పాటు చేయించారు. మత్యమ్మల దర్శన ప్రాంతంలో ప్రత్యేక జాగ్రత్తలు ప్రధానంగా మత్యమ్మల దర్శనం జరిగే గుండం ప్రాంతం ఓపెన్‌గా ఉండటంతో భక్తులు నీటిలో జారిపడే ప్రమాదాన్ని దృష్టిలో పెట్టుకొని అక్కడ అడ్డంగా గ్రిల్స్ ఏర్పాటు చేస్తున్నారు. ఈ చర్య ద్వారా భక్తులకు సురక్షిత దర్శనం కల్పించడమే లక్ష్యంగా నిర్వాహకులు పనిచేస్తున్నారు. సంఘ సభ్యుల సమిష్టి కృషి ఈ ఏర్పాట్లలో సంఘ అధ్యక్షులు టి. అప్పారావు, గౌరవ అధ్యక్షులు యం. సూర్యనారాయణ నాయుడు, కార్యదర్శి యం. చంద్రశేఖర నాయుడు, కోశాధికారి యం. కేశవరావు నాయుడు, సభ్యులు యం. రాంబాబు నాయుడు, మజ్జి సింహాచలం, యం. చిట్టి నాయుడు, సూర్యప్రకాష్ నాయుడు మరియు గ్రామ యువత తో పాటు గ్రామస్తులు తదితరులు పాల్గొని నిర్వాహక బాధ్యతలను భుజాన వేసుకున్నారు. భక్తులకు సురక్షిత సుగమ జాతరే లక్ష్యం మహాశివరాత్రి జాతరను భక్తులకు సురక్షితంగా, సౌకర్యవంతంగా నిర్వహించాలనే సంకల్పంతో సంఘ సభ్యులు చేస్తున్న సేవలు ప్రశంసనీయమని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.



భక్తుల రాకతో మత్యగుండం ప్రాంతం మరోసారి ఆధ్యాత్మిక వైభవంతో కళకళలాడనుంది.

# డ్రగ్స్ నివారణపై యుద్ధ మొదలైంది.

**లిగాంజా నిర్మూల అవగాహన సైకిల్ ర్యాలీ**

**సామాన్యుడి అస్త్రంఏ ఎస్ ఆర్:** జిల్లాలో గాంజాయ్ నిర్మూలనకు జిల్లా యంత్రాంగం అవిశ్రాంతిగా కృషి చేస్తుందని జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ తెలిపారు. మంగళవారం ఉదయం అంబేద్కర్ జంక్షన్ నుండి ఐటిడిఏ జంక్షన్ వరకు జరిగిన ఈ సైకిల్ ర్యాలీని జెండా ఊపి ప్రారంభించి జిల్లా కలెక్టర్, సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ అమిత్ బర్దార్, డి.ఎస్.పి మహమ్మద్ షేక్ సహాభాజ్ సైకిల్ ర్యాలీలో పాల్గున్నారు. డిగ్రీ, జూనియర్ కాలేజ్ విద్యార్థులు మరియు స్కూల్ విద్యార్థులతో నో డ్రగ్స్ నో టెన్షన్, ఇదే మీ సక్సెస్ మంత్రం, గంజాయి నుండి భవిష్యత్తును రక్షించుకొండి, బాల్యాన్ని బలి తీసుకుంటున్న డ్రగ్స్ మనకొద్దు, అనే నినాదాలతో సైకిల్ ర్యాలీ కార్యక్రమం లో పాల్గొన్నారు.ఛి లి ఈ కార్యక్రమంలో పాల్గొని జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 900 ఎకరాలకు పైబడి గంజాయి సాగు చేసేవారిని గత రెండు సంవత్సరాల నుండి వాటిని ప్రజలు, రైతుల సహాయంతో పూర్తిగా నిర్మూలించగలుగుతున్నామన్నారు . యువత గంజాయి సాగు నిర్మూలనకు మండల స్థాయి కమిటీలు ఏర్పాటుచేసి, గ్రామస్థాయి నుండి కమిటీల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించి వాటి నుండి కలిగే కష్టాలు, నష్టాలు తెలియజేయడం జరుగుతుందన్నారు. మత్తు పదార్థాల వినియోగం నుండి కాలేజ్, స్కూల్ విద్యార్థులకు, యువతి, యువకులు వాటి బారిన పడకుండా విద్య, పోలీస్,వైద్య, ప్రొఫెషన్ అండ్ ఎక్సైజ్ శాఖలు, వెల్ఫేర్, లైన్ డిపార్ట్మెంట్స్ డ్రగ్స్ బారిన పడకుండా అనునిత్యం ఎవేర్నెస్ కల్పిస్తున్నామన్నారు. సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ అమిత్ బర్దార్ మాట్లాడుతూ గ్రామ స్థాయి నుండి ప్రజలకు, యువతి యువకులకు గంజాయి వినియోగం, డ్రగ్స్ వంటి మాదకద్రవ్యాలు వాడటం వల్ల కలిగే అనర్థాలు, నష్టాలు పై వివరించి



వాటికీ దూరంగా ఉండాలని, అవగాహన కల్పిస్తున్నామన్నారు. మన బోర్డర్ దాటి వేరే ప్రాంతాల నుండి మన బోర్డర్ కు చేరకుండా చెక్ పోస్టులు ఏర్పాటు చేసి ప్రతిష్టమైన చర్యలు తీసుకుంటున్నామన్నారు. ర్యాలీ అనంతరం గోడ పోస్టర్లను రిలీజ్ చేశారు. ఈ ర్యాలీ కార్యక్రమంలో పోలీస్, డిగ్రీ, జూనియర్ కాలేజ్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ?గుల్మొహర్ పార్క్‌లో ఘనంగా ప్రీ-క్రిస్మస్ వేడుకలు

**అస్త్రం శేరిలింగంపల్లి:** లింగంపల్లిలోని గుల్మొహర్ పార్క్ రెసిడెంట్స్ క్రిస్టియన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రీ-క్రిస్మస్ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. లోక రక్షకుడైన యేసుక్రీస్తు జనన సందేశాన్ని చాటిచెప్పేలా ఏర్పాటు చేసిన ఆకర్షణీయమైన అలంకరణలు, సందర్శకులను ఆకట్టుకున్నాయి. ?శాంతి, ప్రేమల సందేశం ?ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో బైబిల్ వాక్యాలను పఠించారు. రెవరెండ్ డి. శాంసన్ పాస్టర్ ప్రసంగిస్తూ.. యేసుక్రీస్తు జననం కేవలం ఒక మతానికి పరిమితం కాదని, లోకమంతా ఐక్యతతో, శాంతి సమాధానాలతో జీవించాలనేదే ఆయన మార్గమని పేర్కొన్నారు. ?కాలనీ ప్రెసిడెంట్ షేక్ ఖాసీం సార్ మాట్లాడుతూ.. పొరుగువారిని ప్రేమించాలన్న క్రీస్తు బోధనలు నేటి సమాజానికి ఎంతో అవసరమని, శత్రువులను సైతం ప్రేమించగలగడమే గొప్ప విషయమని తెలిపారు. 80 మంది సిబ్బందికి వస్త్రదానం ?పండుగ అంటే కేవలం వేడుకలే కాదని, తోటివారికి సాయపడటమేనని చాటిచెబుతూ కాలనీలో నిరంతరం



సేవలందించే సుమారు 80 మంది సిబ్బందికి (సెక్యూరిటీ గార్డులు, స్వీపర్స్, మాలీలు, వాటర్ వర్కర్స్) నూతన వస్త్రాలను పంపిణీ చేశారు. పేదలను, శ్రామికులను గౌరవిస్తూ వారిని సత్కరించడం పట్ల పలువురు అసోసియేషన్ సభ్యులను అభినందించారు.?ఈ కార్యక్రమం అక్క నాగన్న ?కాలనీ సెక్రటరీ ఆనంద్ కుమార్ ?ప్రభాకర్ చారి, కుమార్, రాజు, రవి బాబు ?విక్టోరియా రాణి,షకీల్, గంగిశెట్టి రోసెలైన్ మరియు కాలనీవాసులు, క్రైస్తవ భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. భక్తి గీతాల ఆలాపనతో ప్రాంగణం మార్మోగింది. చివరగా కాలనీవాసులు ఒకరికొకరు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఇటువంటి వేడుకల ద్వారా సమాజంలో ఐక్యత, సోదరభావం మరియు పరస్పర గౌరవం పెరుగుతాయని నిర్వాహకులు ఆశాభావం వ్యక్తం చేశారు.

## మమ్ములను గెలిపించండి డొంకేశ్వర్ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతాం

**సర్పంచ్ అభ్యర్థి బైండ్ల అనిత శ్రీనివాస్**




**సామాన్యుడి అస్త్రం నిజామాబాద్ :** డొంకేశ్వర్ గ్రామ సర్పంచ్ గా మీ బైండ్ల అనిత శ్రీనివాస్ ని "ఫుట్ బాల్" గుర్తుకు ఓటు వేసి గెలిపించగలరని కోరుతున్నాం. మన గ్రామంలో త్రాగునీరు, వీధి లైట్లు, పరిశుభ్రతకు ప్రాధాన్యతనిస్తామని, మన డొంకేశ్వర్ మండల కేంద్రంలో గ్రంథాలయాన్ని అభివృద్ధి చేస్తాను, ఇంటర్మీడియట్ కాలేజీ కోసం తోడ్పడుతాను, మహిళల కోసం ఇందిరా భవనాన్ని డెవలప్మెంట్ చేస్తానని,ఓపెన్ జిమ్ ఏర్పాటుకు కృషి చేస్తానని,మన డొంకేశ్వర్ గ్రామం మండలం అయిన పిదప ఎమ్మార్వో ఆఫీస్,ఎంపీడీవో ఆఫీస్,ఎంఈఓ ఆఫీస్ ల డెవలప్మెంట్ కు సహకరిస్తానని,అంతేకాకుండా మన గ్రామంలో ఎక్కడైతే డ్రైనేజీలు,సిసి రోడ్లు లేవో అక్కడ వీటిని నిర్మిస్తానని చదువుకున్న అభ్యర్థి సర్పంచిగా గెలుపొందుతే గ్రామాన్ని మరింత అభివృద్ధి చేసుకోవచ్చని నేను మీ ఇంట్లో ఒకడిగా మీ మధ్య పెరిగిన మిమ్మల్ని చూస్తూ మీ మధ్య తిరిగిన నాకు ఒకే ఒక లక్ష్యం అది పదవి కాదు డబ్బు కాదు ఆస్తి కాదు మన ఊరిని అభివృద్ధి చేయాలని మీ కష్టాలను నా భుజాన వేసుకోవాలని ప్రతి ఇంటికి అండగా ఉంటానని మన గ్రామ అభివృద్ధి మనందరి లక్ష్యంగా మీ ముందుకు వస్తున్నాను మీ అమూల్యమైన ఓటును "ఫుట్ బాల్ "గుర్తుకు ఓటు వేసి నన్ను గెలిపిస్తారని ఆశిస్తున్నాను. ప్రజల కోసం పనిచేస్తూ ప్రజలలో ఉంటూ గ్రామ అభివృద్ధికి తోడ్పడతానని మాటిస్తున్నాను.ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలపై పోరాడుతాం.ప్రజలందరూ సీరియల్ నంబర్ నాలుగు (4) ఫుట్ బాల్ గుర్తుపై మీ ఓటు వేసి నన్ను గెలిపిస్తారని ఆశిస్తున్నాను.

## గొచ్చరి గ్రామానికి తాగునీటి భరోసా

**జల్ జీవన్ మిషన్‌తో ఇంటింటికీ కొళాయిలు గ్రామాభివృద్ధిలో కీలక మైలురాయి**
**గూడ సర్పంచ్ కంబిడి, సరోజ కుమారి ఏ ఏం సి, చైర్మన్ ,కంబిడి ,జ్ఞాన ప్రకాష్**



**సామాన్యుడి అస్త్రం అల్లూరి:** అల్లూరి జిల్లా హుకుంపేట మండలం గూడ పంచాయతీ, గొచ్చరి గ్రామంలో గ్రామాభివృద్ధి దిశగా గొచ్చరి మరో కీలక అడుగు వేసింది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రతిష్టాత్మక జల్ జీవన్ మిషన్ పథకం కింద రూ. 4 లక్షల 50 వేల వ్యయంతో గ్రామంలో ఇంటింటికీ తాగునీటి కొళాయిల నిర్మాణం విజయవంతంగా పూర్తయింది. ఈ సదర్భంగా గ్రామ సర్పంచ్ కంబిడి సరోజ కుమారి కొళాయిలను అధికారికంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అరకు యాడ్ మార్కెట్ వైస్ చైర్‌పర్సన్ కంబిడి జ్ఞాన ప్రకాష్ మాట్లాడుతూ, ప్రతి ఇంటికీ శుద్ధమైన తాగునీరు అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని తెలిపారు. ఆ లక్ష్య సాధనలో జల్ జీవన్ మిషన్ ఒక మైలురాయిగా నిలుస్తోందని పేర్కొన్నారు. గ్రామాల్లో ఆరోగ్యం, పరిశుభ్రత మెరుగుపడటంతో పాటు మహిళలు, పిల్లలపై పడే భారం తగ్గేందుకు ఈ పథకం దోహదపడుతుందన్నారు. కార్యక్రమంలో వార్డు మెంబర్ లవ రాజు, గ్రామ ఐక్య సభ్యుడు వంతాల రవీంద్ర, టీడీపీ సీనియర్ నేత పాంగి నల్లబాబు, పాడి శేషగిరి, సిరిగం పంతులు, సుర కత్తి మధ్య లింగం తదితరులు పాల్గొని అభివృద్ధి పనులను అభినందించారు. మహిళలు, యువకులు, పెద్దలు సహా గ్రామస్తులు భారీ సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఇంటింటికీ కుళాయిలు ఏర్పాటు కావడంతో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభించిందని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యంగా మహిళలకు నీటి కోసం దూరప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా సౌకర్యం కలగడం పట్ల వారు ఆనందం వ్యక్తం చేశారు. ఈ అభివృద్ధి కార్యక్రమం గొచ్చరి గ్రామ పంచాయతీకి గర్వకారణమై, గ్రామ భవిష్యత్‌కు బలమైన పునాది వేసిందని స్థానికులు పేర్కొన్నారు.

## సీఐటీయు అఖిలభారత మహాసభ సందర్భంగా జెండవిస్కరణ.



**సామాన్యుడి అస్త్రం అల్లూర:** అల్లూరి సీతారామరాజు జిల్లా హుకుంపేట మండలం డిసెంబర్ 31 నుండి జనవరి 4 తేదీ వరకు విశాఖపట్నం లో జరిగే సీఐటీయూ ఆల్ ఇండియా మహాసభలు విజయవంతం చెయ్యాలని హుకుంపేట మండల కేంద్రంలో సీఐటీయూ జండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించరూ. ఈ కార్యక్రమనికి ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిల్లోసురేంద్ర ముఖ్య అతిథిగా పాల్గొనీ మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ, రాష్ట్ర టిడిపి కూటమి ప్రభుత్వాలు 27 కార్మిక చట్టలను రద్దుచేసి, నాల్గు లేబర్ కోడ్స్ గా వాటిని మార్చి కార్మిక హక్కులను కాళరస్తుందన్నారు. 8 గంటల పనిధినన్ని 12 గంటలకు పెంచి కార్మికులను ఉల్లంఘించి వారిని బానిసలుగా మారుస్తుందన్నారు. సంఘం పెట్టుకునే హక్కు లేకుండా యజమానులకు అనుకూలంగా చట్టాలు మార్చేశారన్నారు. కార్మిక హక్కులు కాపాడాలని సమాన పనికి సమాన వేతనం ఇవ్వలని వారు డిమాండ్ చేశారు కార్మిక హక్కులు సాధనకై, మరియ బీజేపీ రాష్ట్ర టిడిపి కూటమి కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా జనవరి 4వ తేదీన విశాఖలో జరిగే బహిరంగ సభలో అత్యధిక మంది కార్మికులు , కర్షకులు,ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చెయ్యాలని వారు పిలిపిస్తుంది ఈ కార్యక్రమంలో ఆదివాసీ గిరిజన సంఘం మండల కార్యదర్శి టి. కృష్ణారావు ఆశ యూనియన్ నాయకులు, అసంఘటిత కార్మిక నాయకులు జి ఆనంద్ కె శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# ఆస్ట్రేలియా నిందితుల కేరాఫ్ హైదరాబాద్?



**హైదరాబాద్ :** ఆస్ట్రేలియాలోని ప్రసిద్ధ బాండీ బీచ్‌లో డిసెంబర్ 14 సాయంత్రం జరిగిన దారుణమైన షూటింగ్ ఘటనలో 15 మంది మరణించగా, 24 మందికి గాయాలయ్యాయి. దాడి చేసినవారిని తండ్రికొడుకులు అయిన సజీద్ అక్రమ్, నవీద్ అక్రమ్ గా గుర్తించారు. సజీద్ ఘటనాస్థలంలోనే పోలీసుల కాల్పుల్లో మరణించాడు. నవీద్ గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. విరిద్దరూ మొదట పాకిస్తాన్ నుంచి వలస వచ్చారని అనుకున్నారు. కానీ వారు భారత్ లోని హైదరాబాద్ నుంచి వచ్చినట్లుగా తాజాగా గుర్తించారు. సజీద్ అక్రమ్ హైదరాబాద్‌కు చెందినవాడు. 1998లో స్టూడెంట్ వీసాపై ఆస్ట్రేలియాకు వెళ్లాడు. అక్కడ క్రిస్టియన్ మహిళను పెళ్లి చేసుకున్న తర్వాత కుటుంబం అతనితో సంబంధాలు తెంచుకుందని ఇక్కడి అతని బంధువులు చెబుతున్నారు. సజీద్ తల్లి ఇప్పటికీ హైదరాబాద్‌లో నివసిస్తున్నారు. అనారోగ్యంతో ఉన్నప్పటికీ అతను ఆమె గురించి ఎన్నడూ అడిగి తెలుసుకోలేదని సోదరుడు తనను సంప్రదించిన మీడియా ప్రతినిధులకు చెబుతున్నాయి. ఆస్తి పంపకాల కోసమే ఓ సారి సజీద్ హైదరాబాద్ వచ్చినప్పుడు సోదరులతో గొడవ పడినట్లుగా తెలుస్తోంది. అధికారులు కుటుంబాన్ని సందర్శించి వివరాలు సేకరించారు. మిగతా కుటుంబ సభ్యులను కూడా ప్రశ్నించనున్నారు. సజీద్ తండ్రి సౌదీ అరేబియాలో ఉపాధి కోసం వెళ్లాడు. అక్కడి నుంచి తిరిగి వచ్చిన తర్వాత హైదరాబాద్‌లో అపార్ట్‌మెంట్ కొనుగోలు చేశాడు. డిసెంబర్ 14న బొండి బీచ్ సమీపంలోని పార్క్‌లో హనుక్కా ఉత్సవాలు జరుగుతున్నాయి. ఇద్దరు షూటర్లు ఫుట్‌బ్రిడ్జ్ నుంచి కాల్పులు ప్రారంభించారు. ఒకరు నలుపు దుస్తులు, మరొకరు తెలుపు ప్యాంట్ ధరించి ఉన్నారు. దాడి మొదలై మూడు నిమిషాలకు 43 ఏళ్ల అహ్మద్ అల్-అహ్మద్ అనే వ్యక్తి ఒక షూటర్‌ను వెనుక నుంచి దాడి చేసి ఆయుధాన్ని లాగేశాడు. అతను గాయపడ్డాడు కానీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. అతన్ని "హీరో"గా కొనియాడుతున్నారు. పోలీసులు షూటర్లతో కాల్పులు జరిపి సజీద్‌ను అక్కడే చంపారు. నవీద్‌ను గాయపరిచారు. సజీద్‌కు ఆరు ఆయుధాలకు లైసెన్స్ ఉంది. దాడికి ముందు తండ్రి-కొడుకు ఫిలిప్పీన్స్‌కు వెళ్లి 28 రోజులు ఉన్నారు. ఆ ప్రయాణం దర్యాప్తు చేస్తున్నారు. కారులో ఇస్లామిక్ స్టేట్ జెండాలు, బాంబులు దొరికాయి. దీంతో ఉగ్రవాద శిక్షణ కోసం వెళ్లి వచ్చారని అనుమానిస్తున్నారు. అసలేం జరిగిందంటే ఫిలిప్పీన్స్ ఇమ్మిగ్రేషన్ బ్యూరో తెలిపిన వివరాల ప్రకారం.. నిందితుడు సాజిద్ అక్రమ్ (50) ఇండియన్ పాస్‌పోర్ట్ ఉపయోగించి ఫిలిప్పీన్స్‌లోకి వచ్చినట్టు తెలిపారు. అతడు కుమారుడు, మరో నిందితుడైన నవీద్ అక్రమ్ (24) ఆస్ట్రేలియా పాస్‌పోర్ట్‌తో ప్రయాణించారని, ఇద్దరూ నవంబరు 1న సిడ్నీ నుంచి వచ్చి నవంబరు 28 వరకు ఉన్నారని పేర్కొన్నారు. ఇమ్మిగ్రేషన్ విభాగం అధికార ప్రతినిధి డానా సాండోవోల్ మాట్లాడుతూ... సాజిద్, నవీద్‌లు తాము దావో నగరానికి వెళ్తున్నామని డిక్లరేషన్ ఇచ్చి, సిడ్నీకి రిటర్న్ టిక్కెట్లు బుక్ చేసుకున్నారని తెలిపారు. సాజిద్ అక్రమ్ భారత్ పాస్‌పోర్ట్, అతడి కుమారుడు నవీద్ ఆస్ట్రేలియా పాస్‌పోర్ట్‌లను ఉపయోగించారని చెప్పారు. ఇస్లామిక్ స్టేట్‌తో సంబంధం ఉన్న నెట్‌వర్క్‌లు ఫిలిప్పీన్స్‌లో పనిచేస్తున్నాయని తెలిసింది. ఆ దేశ దక్షిణ ప్రాంతంలో ఇవి కొంత ప్రభావాన్ని చూపాయి. 2017 మరావి ముట్టడి సమయంలో ప్రభావం చూపిన ఉగ్రమూక దక్షిణ మిండానావో ద్వీపంలో ప్రస్తుతం బలహీన పడి చిన్న సమూహాలకే పరిమితమైంది. 'ప్రాథమిక నివేదికలు ఐఎస్ ప్రేరణతో జరిగిన ఉగ్రదాడిని సూచిస్తున్నాయి.. తండ్రీకొడుకులే ఈ ఘాతుకానికి పాల్పడ్డారు' అని ఆస్ట్రేలియా ఫెడరల్ పోలీస్ కమిషనర్ క్రిస్సీ బార్రెట్ మీడియాకు తెలిపారు. కాగా, సాజిద్ హైదరాబాద్‌లోనే పాస్‌పోర్ట్ పొందినట్టు గుర్తించారు. స్టూడెంట్ వీసాతో 1998 నవంబరులో ఆస్ట్రేలియాకు వెళ్లిన అతడు.. 2001లో పార్ట్నర్ వీసా, 2002లో రెసిడెంట్ రిటర్న్ వీసా పొందాడని తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి తెలిపారు. ఐరోపాకు చెందిన మహిళ వెనరా గ్రోసాను వివాహం చేసుకున్న సాజిద్‌కు కుమారుడు నవీద్, కుమార్తె ఉన్నారని, వారికి ఆస్ట్రేలియా పౌరసత్వం ఉందని చెప్పారు. గత 25 ఏళ్లలో కేవలం ఆరుసార్లు మాత్రమే సాజిద్ అక్రమ్ హైదరాబాద్‌కు వచ్చి వెళ్లాడని అన్నారు. 2017లో తన తండ్రి మరణించినప్పుడు వచ్చినా అంత్యక్రియలకు మాత్రం హాజరుకాలేదు, తర్వాత 2022లో టోలిచౌక్‌లోని తమ ఆస్తులను అమ్ముకోడానికి వచ్చాడని డీజీపీ వివరించారు. ఇప్పటికీ సాజిద్ వద్ద ఇండియన్ సాప్‌పోర్ట్ ఉందన్నారు. హైదరాబాద్‌లో బీకామ్ చదివిన సాజిద్‌పై ఇక్కడ ఎటువంటి క్రైమ్ రికా?ర్డులు లేవని వివరించారు.

# మూడవ చివరి విడత ఎన్నికలకు పటిష్టమైన పోలీసు భద్రత



**వనపర్తి :** పోలింగ్ నుంచి ఫలితాల వెల్లడి వరకు పోలీసుల కఠిన పర్యవేక్షణ 1300 మంది పోలీసులతో కట్టుదిట్టమైన భారీ బందోబస్తు. పోలింగ్ కేంద్రాల వద్ద పూర్తి రక్షణ 163 ఃఔొూ అమలు. అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా కఠిన పర్యవేక్షణ.ప్రశాంత ఎన్నికల కోసం రాత్రింబవళ్లు విధుల్లో పోలీసులు.గ్రామ పంచాయతీ చివరి ఘట్టం మూడవ విడత ఎన్నికలు జిల్లాలో పూర్తిగా ప్రశాంతంగా, నిర్భయంగా, పారదర్శకంగా జరిగేలా పోలీసుశాఖ అత్యంత పటిష్టమైన భద్రతా ప్రణాళికను అమలు చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ శ్రీమతి సునిత రెడ్డి, ఐపీఎస్. తెలిపారు. మొదటి, రెండవ విడతల ఎన్నికలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా విజయవంతంగా ముగియడంలో పోలీసు అధికారులు, సిబ్బంది ప్రదర్శించిన క్రమశిక్షణ, అప్రమత్తత ప్రశంసనీయమని పేర్కొన్నారు. అదే స్థాయిలో మూడవ విడతలో పెబ్బేర్ పానగల్ వీపనగండ్ల చిన్నంబావి శ్రీరంగాపూర్ మండలాలలో మొత్తం 87 గ్రామపంచాయతీలకు గాను 06 గ్రామపంచాయతీలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మిగిత మొత్తం 81 గ్రామపంచాయతీలకు 1300 మంది పోలీసు అధికారులు సిబ్బందిచే ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని రకాల పటిష్ట భద్రత ఏర్పాటు చేశామని ప్రతి ఒక్కరు బాధ్యతతో విధులు నిర్వహించి ఎన్నికల విజయానికి తోడ్పడాలని ఆమె కోరారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ..మూడవ విడత ఎన్నికల సందర్భంగా పోలింగ్, కౌంటింగ్, ఫలితాల వెల్లడి వరకు ఎన్నికల భద్రత అనేది సమష్టి బాధ్యతని విధుల్లో ఉన్న సిబ్బంది సమయస్ఫూర్తితో, అప్రమత్తంగా వ్యవహరించాలని, పోలింగ్ ప్రారంభం నుంచి ఫలితాల వెల్లడి వరకు ప్రతి నిమిషం జిల్లావ్యాప్తంగా పోలీసుల కఠిన పర్యవేక్షణ కొనసాగుతుందని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా జిల్లా వ్యాప్తంగా 1300 మంది పోలీసు సిబ్బందితో భారీ బందోబస్తు ఏర్పాటు చేసి, ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద పూర్తి రక్షణతో పాటు 163 ఃఔొూ (144 సెక్షన్) ను కట్టుదిట్టంగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. సమస్యాత్మక, సున్నిత ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా బృందాలు, మొబైల్ ప్యాట్రోలింగ్, చెక్‌పోస్టులు నిరంతరం పనిచేస్తున్నాయని వృద్ధులు, మహిళలు, దివ్యాంగులు ఎలాంటి భయం లేకుండా ఓటు హక్కును వినియోగించుకునేలా పోలీసు శాఖ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందని, ప్రతి పోలింగ్ కేంద్రంలో సహాయక సిబ్బంది అందుబాటులో ఉంటారని ప్రజాస్వామ్యాన్ని బలపరిచే ఈ కీలక సమయంలో ప్రజలు పోలీసులకు సహకరించాలని, ఎలాంటి అనుమానాస్పద ఘటనలు కనిపించినా వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్పీ కోరారు. శాంతియుత ఎన్నికలు భద్రమైన ప్రజాస్వామ్యం లక్ష్యంగా పోలీసు సిబ్బంది రాత్రింబవళ్లు అంకితభావంతో విధులు నిర్వహిస్తున్నారని ఎస్పీ తెలిపారు. విజయోత్సవ ర్యాలీలు, బైక్ ర్యాలీలు, డీజేలు, బాణాసంచాకు ఎలాంటి అనుమతి లేదని స్పష్టం చేశారు

# ఓటు హక్కు వినియోగించుకోవాలి






**నేడు మూడో ఫేజ్ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి**

**ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్**

**రాజన్న సిరిసిల్ల :** గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో మూడో ఫేజ్ ఎన్నికల్లో అర్హులందరూ తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ పిలుపు ఇచ్చారు ఎల్లారెడ్డిపేట గంభీరావుపేట, వీర్నపల్లి, ముస్తాబాద్ మండలాల్లో మూడో ఫేజ్ ఎన్నికలు నిర్వహించనున్న సందర్భంగా వీర్నపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని మంగళ వారం పరిశీలించి అధికారులు, సిబ్బందితో మాట్లాడారు అధికారులు, సిబ్బందికి ఏర్పాటు చేసిన ఆహార పదార్థాలను పరిశీలించారు ఎల్లారెడ్డిపేట జూనియర్ కళాశాల ఆవరణలో ఇంచార్జి కలెక్టర్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడారు. ఎల్లారెడ్డిపేట, గంభీరావుపేట, ముస్తాబాద్, వీర్నపల్లి మండలాల్లో ఈ నెల 17 వ తేదీన బుధవారం గ్రామ పంచాయతీ ల్లో సర్పంచ్ స్థానాలకు 80, వార్డుల్లో 551 స్థానాలకు ఎన్నికలు నిర్వహించనున్నామని వెల్లడించారు. ఎన్నికలకు నాలుగు మండలాల్లో కలిపి మొత్తం 914 మంది ప్రిసైడింగ్ అధికారులు ఓపీఓలు 1,244 మంది విధులు నిర్వర్తించనున్నారని తెలిపారు క్రిటికల్, సెన్సిటివ్ పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ ఉంటుందని తెలిపారు. ఎఫ్ ఎస్ టీ, ఎస్ ఎస్ టీ టీంలు, ఎన్నికల అధికారులు, సిబ్బందికి ఇప్పటికే పలుమార్లు శిక్షణ ఇచ్చామని వెల్లడించారు. ఎస్ ఈ సీ నిబంధనల ప్రకారం విధులు నిర్వర్తించాలని సూచించారు బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పేపర్లు ఇంక ఇతర సామగ్రి సరి చూసుకోవాలని సూచించారు డిస్ట్రిబ్యూషన్ కేంద్రం నుంచి పోలింగ్ కేంద్రాలకు కేటాయించిన వాహనాల్లోనే ఎన్నికల సామగ్రి తరలించాలని స్పష్టం చేశారు ఓట్ల లెక్కింపు, పోస్టల్ బ్యాలెట్ తదితర అంశాలపై అవగాహన కల్పించారుఉదయం 07.00 గంటల నుంచి మధ్యాహ్నం 01.00 గంటల వరకు పోలింగ్ ఉంటుందని వివరించారు మధ్యాహ్నం 02.00 గంటల నుంచి ఓట్ల లెక్కింపు ఉంటుందని వివరించారు ఓటర్లు అందరూ తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు ఎన్నికలు నిష్పక్షపాతంగా, స్వేచ్ఛగా నిర్వహిస్తామని స్పష్టం చేశారుపరిశీలనలో ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ నిఖిత, జడ్పీ డిప్యూటీ సీఈవో గీత, మండల ప్రత్యేక అధికారులు క్రాంతి కుమార్, అఫ్జల్ బేగం, తహసీల్దార్లు ముక్తార్ పాషా, సుజాత ఎంపీడీఓలు శ్రీ లేఖ, సత్తయ్య నటరాజ్, ఎంపీఓలు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు

## టీయూడబ్ల్యూజే రంగారెడ్డి యూనిట్ పనితీరు భేష్.

ఏ పి మీడియా అకాడమీ చైర్మన్ ఆలపాటి సురేష్ ప్రశంస.



**అస్త్రం, శేరిలింగంపల్లి :** జర్నలిస్టు సమస్యల పరిష్కారమే ధ్యేయంగా రంగారెడ్డి జిల్లా టీయూడబ్ల్యూజే యూనిట్ చేస్తున్న కృషి, పోరాటం ఎంతో గొప్పదని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ ఆలపాటి సురేష్ గారు అన్నారు. మంగళవారం నాడు శేరిలింగంపల్లి వచ్చిన సందర్భంగా సురేష్ గారిని రంగారెడ్డి జిల్లా యూనిట్ తరుపున స్వాగతం పలికి, చైర్మన్ గా ఎన్నికైన తర్వాత తొలిసారిగా వచ్చిన సందర్భంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఐఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ ఆలపాటి సురేష్ గారిని మర్యాద పూర్వకంగా కలిసిన టీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు ఎండీ సలీమ్ పాషా, జిల్లా ఎలాక్ట్రానిక్ మీడియా ఉపాధ్యక్షులు దూపం ప్రసాద్,శేరిలింగంపల్లి నియోజకవర్గ ఉపాధ్యక్షులు డి శ్రీనివాస్, ఆర్గనైజీ%శీ%గ్ సెక్రటరీ ఎండీ యాసీన్, జాయింట్ సెక్రటరీ నరేష్, సభ్యులు మహేందర్, జయరాం, బస్వారాజ్, నూతల పాటి శ్రీనివాస్ చౌదరి, తదితరుల ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు..ఐజేయూ అనుబంధ ఏపియూడబ్ల్యూజే లో క్రియాశీలంగా ఉన్న సురేష్ గారిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ గా, జాతీయ అధ్యక్షులు కే శ్రీనివాస్ రెడ్డి గారు తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ గా ఉండటం మా యూనియన్ కు శుభసూచకం అని ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా నేతలు ఈ సందర్భంగా పేర్కొన్నారు.రెండు రాష్ట్రాల్లో జర్నలిస్టుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు వెళ్లాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా నేతలకు ఆలాపటి సురేష్ గారు అభినందనలు తెలిపారు.జిల్లాలో జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం అహర్నిశలు కృషి చేస్తున్న రాష్ట్ర కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి,జిల్లా అధ్యక్షులు సలీమ్ పాషా, జిల్లా ఎలాక్ట్రానిక్ మీడియా ఉపాధ్యక్షులు దూపం ప్రసాద్ లను అభినందించి నూతనంగా ఎన్నికైనందుకు శుభాకాంక్షలు తెలిపారు.జిల్లా కమిటీ, శేరిలింగంపల్లి యూనిట్ కు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## రాజకీయాలకు అతీతంగా సనాతన ధర్మాన్ని కాపాడుదాం

: చింతకింది గోవర్ధన్ గౌడ్



**అస్త్రం, శేరిలింగంపల్లి :** రాజకీయాలకతీతంగా హిందువులందరూ సనాతన ధర్మాన్ని కాపాడటంలో కంకణ బద్దులు అవ్వాలని బిజెపి సీనియర్ నాయకులు చింతకింది గోవర్ధన్ గౌడ్ పిలుపునిచ్చారు. ఇటీవల జరిగిన రెండో విడత సర్పంచ్ ఎన్నికల్లో కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి మండలం వెల్లుట్ల పేట గ్రామ సర్పంచ్ గా భారీ మెజారిటీతో గెలుపొందిన కొయ్యల వినోద రాజా గౌడ్, గ్రామ వార్డ్ మెంబర్లు గురువారం శేరిలింగంపల్లిలోని చింతకింది గోవర్ధన్ గౌడ్ నివాసానికి విచ్చేసి వారి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గట్టి పోటీలోను రాజా గౌడ్ బృందం భారీ మెజారిటీతో గెలవడం అభినందనీయమని అన్నారు. గ్రామాల్లో రాజకీయాలకు అతీతంగా అందరు కలసి కట్టుగా ఉండి గ్రామాన్ని అభివృద్ధి పరచడంతో పాటు హిందూధర్మాన్ని కాపాడాలని సూచించారు. అనంతరం రాజాగౌడ్ తో పాటు వార్డు మెంబర్లు గ్రామ పెద్దలను ఘనంగా సన్మానించి, మిఠాయిలు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. వారితో కలసి అల్పాహారం సేవించారు.

## ప్రతి జిల్లాలో సర్పంచుల కోసం లీగల్ సెల్ ఏర్పాటు

**కరీంనగర్ :** రాష్ట్రంలో కొత్తగా ఎన్నికైన సర్పంచులను ఇబ్బంది పెట్టాలని చూస్తే సహించేది లేదని, వారి రక్షణ కోసం ప్రతి జిల్లాలో బిఆర్ఎస్ పార్టీ తరపున ప్రత్యేక న్యాయ విభాగాన్ని ఏర్పాటు చేస్తున్నామని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రకటించారు. సిరిసిల్లలోని తెలంగాణ భవన్‌లో రాజన్న సిరిసిల్ల జిల్లా నుండి గెలుపొందిన నూతన సర్పంచుల సన్మాన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా గెలిచిన అభ్యర్థులను అభినందిస్తూ, వారికి భవిష్యత్ కార్యాచరణపై దిశానిర్దేశం చేశారు. సర్పంచ్ ఎన్నికల్లో గెలిచిన బిఆర్ఎస్ మద్దతుదారులు కాంగ్రెస్ పార్టీ బెదిరింపులకు భయపడవద్దని కేటీఆర్ భరోసా ఇచ్చారు. "మిమ్మల్ని సస్పెండ్ చేస్తాం, ఇబ్బంది పెడతాం అని ఎవరైనా అధికారులు గానీ, పాలకపక్ష నేతలు గానీ బెదిరిస్తే ఒక్క క్షణం కూడా ఆలోచించకండి. వెంటనే పార్టీని సంప్రదించండి. మీ కోసం ప్రతి జిల్లాలో లీగల్ సెల్ ఏర్పాటు చేస్తున్నాం. అరగంటలో పార్టీ యంత్రాంగం మీకు అండగా నిలుస్తుంది, కోర్టు ద్వారా మన హక్కుల కోసం కొట్లాడుదాం" అని కేటీఆర్ స్పష్టం చేశారు. రాజ్యాంగబద్ధంగా గ్రామాలకు రావాల్సిన ఫైనాన్స్ కమిషన్ నిధులను ఎవరూ ఆపలేరని, ఆ నిధులు సాధించుకునే బాధ్యత తాము తీసుకుంటామని హామీ ఇచ్చారు.కేవలం రెండేళ్ల పాలనలోనే కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చిందని కేటీఆర్ విమర్శించారు. రైతుబంధు, రుణమాఫీ, పెన్షన్లు, మహిళలకు తులం బంగారం వంటి హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని మండిపడ్డారు. రాష్ట్రవ్యాప్తంగా జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో 40 నుండి 70 శాతం స్థానాల్లో బిఆర్ఎస్ మద్దతుదారులు గెలవడమే ఇందుకు నిదర్శనమని అన్నారు. సూర్యాపేట జిల్లాలో మల్లయ్య యాదవ్ హత్య, తిప్పర్తిలో కిడ్నాప్ వంటి ఘటనలను ప్రస్తావిస్తూ.. కాంగ్రెస్ పాలనలో ప్రజాస్వామ్యం ఖూనీ అవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి పంచాయతీ ఎన్నికల్లో ప్రచారం చేసిన ప్రజల వ్యతిరేకత నుంచి కాంగ్రెస్‌ని కాపాడలేకపోయారని కేటీఆర్ అన్నారు. సర్పంచులు కేవలం పదవులను అలంకారప్రాయంగా కాకుండా, గ్రామ అభివృద్ధికి సాధనంగా వాడుకోవాలని కేటీఆర్ సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియ పూర్తయిన వెంటనే, గెలిచిన సర్పంచులు, ఎంపీటీసీలు, జెడ్పీటీసీలకు పంచాయతీరాజ్ చట్టం, విధులు, హక్కులపై అవగాహన కల్పించేందుకు నిపుణులతో ప్రత్యేక వర్క్‌షాప్ నిర్వహిస్తామని కేటీఆర్ వెల్లడించారు. మిగిలిన విడత ఎన్నికల్లోనూ పార్టీ శ్రేణులు కష్టపడి గులాబీ జెండా ఎగురవేయాలని పిలుపునిచ్చారు. దేశ జనాభాలో కేవలం 3 శాతం ఉన్న తెలంగాణ, కేంద్రం ప్రకటించిన ఉత్తమ పంచాయతీ అవార్డుల్లో 30 శాతం కైవసం చేసుకుందని, ఇది కేసీఆర్ పాలన దక్షతకు నిదర్శనమని కేటీఆర్ పేర్కొన్నారు.

# జనగామ అమ్మ క్యాంటీన్ అన్ని దానాల్లో గొప్పది అన్నదానం

**సామాన్యుడి అస్త్రం జనగామ** కీర్తిశేషులు దామెర లాజరస్ కుటుంబం మానవత దృక్పథంతో భార్య దామెర శ్రీలత కుటుంబ సభ్యులు రాబర్ట్ ,రోషన్, దయాన్ షాన్ సిస్టర్ షోరోన్ జనగామ జిల్లా ఆసుపత్రి వద్ద వైద్యం కోసం వచ్చిన ప్రజలకు మహా అన్నసమర్పణ నిర్వహించి మానవత్వాన్ని చాటుకున్నారు ఈ సందర్భంగా జనగామ అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్ ప్రధాన కార్యదర్శి వంగ భీమ్ రాజు మాట్లాడుతూ ఈరోజు మహా అన్న సమర్పణ కార్యక్రమాన్ని నిర్వహించిన దామర లాజరస్ కుటుంబ సభ్యులకు పేరుపేరునా ధన్యవాదములు జనగామ అమ్మ ఫౌండేషన్ ఆలోచన ఆశయంలో సందర్భం వచ్చినప్పుడల్లా సేవా కార్యక్రమాలు చేస్తూ అండగా



నిలుస్తున్నారు ఈ సేవా కార్యక్రమంలో ఎన్జీవో సంస్థ చౌటుప్పల్ నుండి ఈరోజు జనగామకు వచ్చిన దాసరి సాయి బల్కె రాకేష్ పాల్గొని అమ్మ ఫౌండేషన్ సేవా కార్యక్రమాలను కొనియాడారు అమ్మ ఫౌండేషన్ వైస్



ప్రెసిడెంట్ కొయ్యడ రవి ,పందుగ నరేష్,బింగి నరసింహులు, సిద్ధిరాల చందు,ఎండి అఫ్రోచ్,గునిగంటి నర్సింగరావు,ఎండి యాకూబ్, తుంగ సతీష్ గొల్కొండ శ్రీనివాస్ కొయ్యోడా నాని , తేజ తదితరులు పాల్గొన్నారు

# 25 రోజులుగా తాగునీటి కష్టాలు

**పిట్టలవాడ ఎస్సీ కాలనీలో అధికారుల నిర్లక్ష్యం!**

**సామాన్యుడి అస్త్రం జమ్మికుంట:** జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డ్ పిట్టలవాడ ఎస్సీ కాలనీలో గత 25 రోజులుగా తాగునీటి సరఫరా పూర్తిగా అస్తవ్యస్తంగా మారింది. నీరు లేక కాలనీ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ, సంబంధిత మున్సిపల్ అధికారులు మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కాలనీలో రోజువారీ అవసరాలైన తాగు నీరు, వంట, స్నానం వంటి కనీస అవసరాలకే ప్రజలు బయట ప్రాంతాలపై ఆధారపడాల్సిన పరిస్థితి ఏర్పడింది. ముఖ్యంగా వృద్ధులు, చిన్నపిల్లలు, గర్భిణీలు, మహిళలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కాలనీ వాసులు చెబుతున్నారు. ఈ సమస్యపై పలుమార్లు మున్సిపాలిటీ అధికారులకు, సంబంధిత లిఏఈ లికు సమాచారం ఇచ్చినప్పటికీ ఎలాంటి చర్యలు చేపట్టలేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. నీటి సరఫరాకు బాధ్యత వహిస్తున్న ఫిట్టర్ స్వామికి అనేకసార్లు ఫిర్యాదు చేసినా, సమస్యను పరిష్కరించకుండా నిర్లక్ష్య సమాధానాలు చెబుతూ కాలయాపన చేస్తున్నారని స్థానికులు వాపోతున్నారు. "నీళ్లు రావట్లేదని చెప్పితే రేపు చూస్తాం అంటారు కానీ రోజులు గడుస్తున్నా పరిస్థితి మారలేదు" అని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజాప్రతినిధులు కూడా స్పందించకపోవడంతో తమ గోడును ఎవరికి చెప్పుకోవాలో తెలియక ప్రజలు నిరాశకు గురవుతున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి తక్షణమే



నీటి సమస్యను పరిష్కరించాలి, బాధ్యత వహించని సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని పిట్టలవాడ ఎస్సీ కాలనీ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. సమస్యను నిర్లక్ష్యం చేస్తే ఆందోళన కార్యక్రమాలకు దిగుతామని హెచ్చరిస్తున్నారు.

# మూడవదశ గ్రామ పంచాయతీ ఎన్నికలకు పటిష్ట భద్రతా ఏర్పాట్లు

**సామాన్యుడి అస్త్రం ఇల్లందకుంట:** కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో 877 మంది సిబ్బందితో బందోబస్తు సీపీ గౌష్ ఆలం కరీంనగర్, డిసెంబర్ 16, 2025: కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో డిసెంబర్ 16న నిర్వహించనున్న మూడవదశ గ్రామ పంచాయతీ ఎన్నికలను ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేసినట్లు పోలీస్ కమిషనర్ శ్రీ గౌష్ ఆలం తెలిపారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బందితో నిర్వహించిన సమీక్షా సమావేశం అనంతరం ఆయన బందోబస్తు ప్రణాళికను వివరించారు. ఎన్నికల పరిధి: కమిషనరేట్ పరిధిలోని వీణవంక, ఇల్లందకుంట, జమ్మికుంట, హుజురాబాద్, వి.సైదాపూర్‌ఈ ఐదు మండలాల్లో మూడవదశ ఎన్నికలు జరుగనున్నాయి. మొత్తం 111 గ్రామ పంచాయతీలకు 1,034 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. భద్రతా చర్యలు: ప్రతి మండలానికి ఒక ఏసీపీని కేటాయించగా, క్రిటికల్ పోలింగ్ కేంద్రాలు లేదా ఎక్కువ పోలింగ్ కేంద్రాలున్న మండలాల్లో ఇద్దరు ఏసీపీలు విధులు నిర్వహిస్తారు. గత సంఘటనల ఆధారంగా గుర్తించిన సున్నిత/సమస్యాత్మక కేంద్రాల వద్ద అదనపు బలగాలను మోహరించడంతో పాటు వెబ్‌కాస్టింగ్ లేదా మైక్రో అబ్జర్వర్లను ఏర్పాటు చేశారు. ప్రతి పోలింగ్ స్టేషన్‌కు స్టాటిక్ పోలీస్ పార్టీ, ప్రతి మార్గానికి రూట్ మొబైల్ పార్టీని నియమించారు. స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్: ప్రతి మండలానికి ఒక ఏసీపీ స్థాయి అధికారిని ఇన్‌చార్జిగా నియమించి, వారి ఆధీనంలో స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్‌ను మోహరించారు. స్పెషల్ యాక్షన్ టీమ్ పోలీసులు పూర్తి రైట్ గేర్‌తో సిద్ధంగా ఉంటారు. పోలింగ్ కేంద్ర నిబంధనలు: పోలింగ్ కేంద్రాల పరిసరాల్లో 100 మీటర్ల పరిధిలో ప్రచారం, పార్టీ చిహ్నాలు, గుంపుల గుమికూడింపులు నిషేధం. పోలింగ్ స్టేషన్‌లో మొబైల్ ఫోన్లు, ప్రచార సామగ్రికి అనుమతి ఉండదు. సిబ్బంది కేటాయింపు: మొత్తం 877 మంది పోలీస్ సిబ్బందిని వినియోగిస్తున్నారు. ఇందులో 6 ఏసీపీలు, 20 ఇన్‌స్పెక్టర్లు, 39 ఎస్సైలు, 40 ఏఎస్సై/హెడ్ కానిస్టేబుళు ,, 460 కానిస్టేబుళ్లు, 35 స్పెషల్ యాక్షన్ టీమ్ పోలీసులు, 178 హోంగార్డ్స్, 100 బెటాలియన్ స్పెషల్ పోలీసులు ఉన్నారు. అదనంగా ఎన్‌సీసీ సభ్యులను కూడా వినియోగిస్తున్నారు. కమ్యూనికేషన్ నిఘా: వైర్‌లెస్ కమ్యూనికేషన్‌ను బలోపేతం చేయడానికి ఐదు మండలాల్లో అదనపు రిపీటర్, బేస్ సెట్లు ఏర్పాటు చేశారు. పోలింగ్ అనంతరం బ్యాలెట్ బాక్స్‌లను రిసీవింగ్ సెంటర్లకు తరలింపు కట్టుదిట్టమైన భద్రతల మధ్య జరుగుతుంది. నిషేధాజ్ఞలు ర్యాలీలు: శాంతిభద్రతల పరిరక్షణ కోసం సెక్షన్ 163 కింద నిషేధాజ్ఞలు అమలు చేస్తామని, ఎన్నికల అనంతరం అదే



రోజు ఎలాంటి విజయోత్సవ ర్యాలీలు నిర్వహించరాదని సీపీ స్పష్టం చేశారు. ఎన్నికలు ప్రశాంతంగా, విజయవంతంగా ముగియాలంటే ప్రజలు, రాజకీయ పార్టీల ప్రతినిధులు పోలీసులకు పూర్తిగా సహకరించాలని సీపీ గౌష్ ఆలం విజ్ఞప్తి చేశారు.

# ముంచంగిపుట్టులో టీడీపీ బూత్ స్థాయి రాజకీయ కదలికలు

**కన్వీనర్లు కో కన్వీనర్లతో సమీక్షించి అధిష్టానానికి నివేదిక అందించిన బుద్ధ జ్యోతి కిరణ్**

**సామాన్యుడి అస్త్రం అల్లూరి :** రాష్ట్ర తెలుగుదేశం పార్టీ వ్యూహాత్మక ఆదేశాల మేరకు, పాడేరు నియోజకవర్గం ఇంచార్జ్ గిడ్డి, ఈశ్వరి మార్గదర్శకత్వంలో ముంచంగిపుట్టు మండలంలో కీలక బూత్ స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షురాలు కిల్లో సన్యాసమ్మ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఐటీడీపీ, నియోజకవర్గం ఇంచార్జ్ మరియు ఏ ఏం సి,డైరెక్టర్ బుద్ధ జ్యోతి కిరణ్, పాల్గొని పార్టీ సంస్థాగత స్థితిగతులపై సమగ్రంగా సమీక్షించారు. ఈ సమావేశంలో ముంచంగిపుట్టు మండలానికి చెందిన బూత్ కన్వీనర్లు, కో కన్వీనర్లతో ప్రత్యక్షంగా సమావేశమైన బుద్ధ జ్యోతి కిరణ్, ప్రతి బూత్‌లోని ఓటర్ల ధోరణి, స్థానిక ప్రభావవంతుల (ఇన్ఫ్లుయెన్సర్లు) పాత్ర, పార్టీ బలాబలాలు, ఎదురవుతున్న సవాళ్లు వంటి అంశాలపై లోతైన చర్చలు జరిపారు. బూత్ వారీగా సేకరించిన సమాచారంతో పార్టీ పరిస్థితులపై సమగ్ర నివేదికను సిద్ధం చేసి, పార్టీ అధిష్టానానికి పంపినట్లు తెలిపారు. బూత్ వ్యవస్థే రాజకీయ విజయానికి పునాది బూత్ స్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయడం, కార్యకర్తల నెట్‌వర్క్‌ను విస్తరించడం, ప్రతి ఓటరుతో ప్రత్యక్ష సంబంధం ఏర్పరుచుకోవడం ద్వారా మాత్రమే రాజకీయ విజయాలు సాధ్యమవుతాయని ఈ సందర్భంగా బుద్ధ జ్యోతి కిరణ్ పేర్కొన్నారు. రాబోయే ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ప్రతి బూత్‌లో టీడీపీ జెండా గట్టిగా ఎగరాలనే లక్ష్యంతో పనిచేయాలని కార్యకర్తలకు సూచించారు. నాయకులు కార్యకర్తల ఉత్సాహభరిత పాల్గొనడం ఈ కార్యక్రమంలో బూత్ ఇంచార్జ్‌లు దోయతి కొంతేరి, గిరిశంకర్ కిరిసాని, సీతారామ్ సాహు, నీలంబరం కిల్లో, పాంగి మల్లేశ్వరరావు, గుంటా సోమరాజు, కోరుకొండ చంద్రశేఖర్, కనిశెట్టి శ్యామ్ తదితరులు పాల్గొని తమ తమ బూత్‌లలోని పార్టీ



పరిస్థితులను వివరించారు. మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై సమావేశాన్ని విజయవంతం చేశారు. సంఘటనా బలోపేత దిశగా కీలక అడుగు ముంచంగిపుట్టు మండలంలో తెలుగుదేశం పార్టీని బూత్ స్థాయి నుంచే పటిష్టం చేయాలనే దిశగా నిర్వహించిన ఈ సమీక్ష సమావేశం పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపిందని కార్యకర్తలు అభిప్రాయపడ్డారు.

# బూత్ స్థాయిలో పార్టీని బలోపేతం చేయాలి

**: రవికుమార్ యాదవ్**

**అస్త్రం, శేరిలింగంపల్లి :** శేరిలింగంపల్లి నియోజకవర్గంలో పార్టీ సంస్థాగత బలోపేతం కోసం ప్రతి కార్యకర్త నిబద్ధతతో పని చేయాలని బీజేపీ శేరిలింగంపల్లి ఇన్‌చార్జ్ రవికుమార్ యాదవ్ పిలుపునిచ్చారు. మంగళవారం కొండాపూర్ మసీదు బండలోని బీజేపీ కార్యాలయంలో, జిల్లా ప్రధాన కార్యదర్శి మహిపాల్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన నియోజకవర్గ స్థాయి ముఖ్యనాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కొత్త ఓటర్ల నమోదు, బోగస్ ఓట్ల తొలగింపు, బూత్ స్థాయిలో పార్టీ నిర్మాణాన్ని బలోపేతం చేయడంపై దృష్టి పెట్టాలని సూచించారు. ఈ నెల 21వ తేదీ లోపు డివిజన్ల వారీగా సమావేశాలు నిర్వహించి బూత్ అధ్యక్షుల నియామకాలు పూర్తి చేయాలని ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు వారి సమస్యలను గుర్తించి పరిష్కారానికి కృషి చేయాలని, నియోజకవర్గ వ్యాప్తంగా అభివృద్ధి పనుల్లో జరిగిన నిర్లక్ష్యాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని తెలిపారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల నుంచి నాయకులను బీజేపీలోకి ఆహ్వానిస్తూ చేరికలను ముమ్మరం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, డివిజన్



అధ్యక్షులు, వివిధ మోర్చా నాయకులు, సీనియర్ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జనగాం జిల్లా టైక్వాండో విద్యార్థులకు బెల్ట్ ప్రమోషన్ టెస్ట్





**సామాన్యుడి అస్త్రం జనగామ** జనగాం జిల్లా టైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో 15/12/2025 రోజున బెల్ట్ ప్రమోషన్ టెస్ట్ నిర్వహించడం జరిగింది. అబ్బాస్ టైక్వాండో అండ్ బాక్సింగ్ అకాడమీలో విద్యార్థులు పాల్గొని పుంసే కొరిగిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు బెల్టులందుకోవడం జరిగింది ముఖ్యఅతిథిగా జనగామ జిల్లా జేఏసీ కన్వీనర్ మంగళంపల్లి రాజు గన్ను కార్తికు తుంగ కౌశిక్ పాల్గొని బెల్టులు అందుకున్న విద్యార్థు తో మాట్లాడుతూ టైక్వాండో ప్రతి ఒక్క రూ నేర్చుకోవాలి ఈ రోజులలో ప్రతి అమ్మాయికి అవసరము సమాజంలో జరుగుతున్న అగత్యాలని అరికట్టడానికి ప్రతి ఒక్క అమ్మాయి మార్షల్ ఆర్ట్స్ నేర్చుకుంటే దృఢంగా మానసికంగా శారీరకంగా సమాజంలో ధైర్యంగా ఉండగలుగుతారు అని తెలియజేశారు జనగాం జిల్లా టైక్వాండో ప్రధాన కార్యదర్శి మాస్టర్ ఎండి. అబ్బాస్ మాట్లాడుతూ ఈరోజు బెల్టులు అందుకున్న విద్యార్థులు అందరూ కి శుభాకాంక్షలు తెలియజేశారు. బ్లాక్ బెల్ట్ విద్యార్థులు మెరుగు క్రాంతి కుమార్, బానోతు రుద్ర, సి.హెచ్ అనూష, సంఘ మనీ దీప్, తదితరులు పాల్గొన్నారు నాకు సపోర్ట్ చేస్తున్న మిత్రులు అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు

## లయన్స్ క్లబ్ అఫ్ జనగామ మిలీనియం అద్వర్యం లో నోట్ బుక్స్ ల పంపిణీ



**సామాన్యుడి అస్త్రం జనగామ** నోట్ బుక్స్ ల పంపిణీ లయన్స్ క్లబ్ అఫ్ జనగామ మిలీనియం అద్వర్యం లో క్లబ్ అధ్యక్షుడు బండ బిక్షపతి అధ్యక్షతన స్థానిక రైల్వే స్టేషన్ దగ్గరలో ఉన్నా మండల ప్రాథమిక పాఠశాలలో 50 మంది విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమం లో ముఖ్య అతిధిగా జోన్ చైర్మెన్ భైరు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పేద విద్యార్థుల చదువు కోసం లయన్స్ క్లబ్ తరుపున మరిన్ని కార్యక్రమాలు చేస్తామని చెప్పారు. ఇట్టి కార్యక్రమం లో కోశాధికారి దాసరి సుమన్, పూర్వ రీజియన్ చైర్మన్లు ఏనుగు నర్సి రెడ్డి, శ్రీరాం శ్రీనివాస్ పూర్వ జోన్ చైర్మన్ కర్రే కృష్ణ, బాలకృష్ణ రెడ్డి పాల్గొన్నారు. పాఠశాల ఉపాధ్యాయులు కె.యాదగిరి,రాజేశ్వరి విద్యార్థులు పాల్గొన్నారు ఇట్లు బండ బిక్షపతి అధ్యక్షుడు లయన్స్ క్లబ్ అఫ్ జనగామ మిలీనియం

## ఇల్లందకుంట ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రం పరిశీలన



**సామాన్యుడి అస్త్రం ఇల్లందకుంట :** ఇల్లందకుంట మండలంలో పంచాయతీ ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రాన్ని మంగళవారం జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, కరీంనగర్ ఎన్నికల పరిశీలకులు వెంకటేశ్వర్లు సందర్శించి పరిశీలించారు. మండలంలోని 17 గ్రామాల్లో సర్పంచ్ ఎన్నికలు నిర్వహించనున్న నేపథ్యంలో పోలింగ్ కేంద్రాలకు పంపిణీ చేస్తున్న ఎన్నికల సామాగ్రి తీరుపై వారు వివరాలు అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ కేంద్రాల్లో ప్రిసైడింగ్ అధికారులు (పీవోలు), అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులు (ఏపీవోలు) నిబంధనల ప్రకారం విధులు నిర్వర్తించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలింగ్ కేంద్రాల పరిధిలో పోలీసు శాఖ గట్టి బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాజేశ్వరరావు, తహసీల్దార్ రాజమల్లు, మండల విద్యాధికారి రాములు నాయక్‌తో పాటు ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆశ కార్యకర్త కుటుంబానికి ఆర్థిక చేయూత

**సామాన్యుడి అస్త్రం జమ్మికుంట:** వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని తనుగుల గ్రామంలో ఆశ కార్యకర్తగా పనిచేస్తున్న సంపూర్ణ అనారోగ్యంతో గుండెపోటుకు గురై ఇటీవల మృతి చెందిన విషయం తెలిసిందే. ఆమె అకాల మరణంతో కుటుంబం తీవ్ర దుఃఖంలో మునిగిపోయింది. ఈ నేపథ్యంలో సంపూర్ణ కుటుంబానికి అండగా



నిలవాలనే ఉద్దేశంతో వైద్యాధికారి, ఆరోగ్యశాఖ సిబ్బంది, ఆశ కార్యకర్తలు కలిసి రూ.45,500 నగదును సేకరించి గురువారం ఆమె కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయంగా అందజేశారు. ఈ సహాయం వారి కుటుంబానికి కొంత ఊరట కలిగిస్తుందని వైద్యాధికారి డా.వరుణ తెలిపారు. ఈ సందర్భంగా మృతురాలి కుటుంబానికి వారు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి, సూపర్వైజర్ అరుణ, ల్యాబ్ టెక్నీషియన్ రామకృష్ణ, ఏఎన్ఎంలు రమ, మనీ, ఆశ కార్యకర్తలు దీపిక, పుష్ప తదితరులు పాల్గొన్నారు

# చలికాలంలో పెరుగు తింటున్నారా?



శీతాకాలంలో విటమిన్లు అధికంగా ఉండే పెరుగును తినడానికి చాలా మంది వెనుకాడుతుంటారు. పెరుగు చల్లదనాన్ని కలిగి ఉంటుందని, ఇది జలుబు, దగ్గు సమస్యలను కలిగిస్తుందని భయపడుతుంటారు. కానీ, ఆయుర్వేదంలో సీజన్‌తో పనిలేకుండా పెరుగు ఆరోగ్యానికి మంచిది. కానీ, చలికాలంలో తప్పు సమయంలో తింటే ఇబ్బంది కలగవచ్చు. ఇది జీర్ణశక్తిని, రోగనిరోధక శక్తిని పెంచుతుంది. కానీ సరిగ్గా తీసుకోకపోతే సైడ్ ఎఫెక్ట్స్ ఉంటాయి. శీతాకాలంలో పెరుగు తినాలా..? వద్దా అనే సందేహం చాలా మంది వ్యక్తం చేస్తుంటారు. ప్రోబయోటిక్స్ అధికంగా ఉండే పెరుగును తీసుకోవడం మీ ఆరోగ్యానికి చాలా ప్రయోజనకరం. కానీ, శీతాకాలంలో విటమిన్లు అధికంగా ఉండే పెరుగును తినడానికి చాలా మంది వెనుకాడుతుంటారు. పెరుగు చల్లదనాన్ని కలిగి ఉంటుందని, ఇది జలుబు, దగ్గు సమస్యలను కలిగిస్తుందని భయపడుతుంటారు. కానీ, ఆయుర్వేదంలో సీజన్‌తో పనిలేకుండా పెరుగు ఆరోగ్యానికి మంచిది. కానీ, చలికాలంలో తప్పు సమయంలో తింటే ఇబ్బంది కలగవచ్చు. ఇది జీర్ణశక్తిని, రోగనిరోధక శక్తిని పెంచుతుంది. కానీ సరిగ్గా తీసుకోకపోతే సైడ్ ఎఫెక్ట్స్ ఉంటాయి. పెరుగును సాధారణ ఉష్ణోగ్రత వద్ద మాత్రమే తినాలని గుర్తుంచుకోండి. ఇది కాకుండా, మీరు ఉదయం పెరుగు తినాలి. ఇది మీ ఆరోగ్యానికి చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. పెరుగు మీ పేగులలో ఉండే మంచి బ్యాక్టీరియాను పెంచడంలో చాలా సహాయపడుతుంది. పెరుగులో ఉండే కాల్షియం మీ ఎముకలను బలోపేతం చేయడానికి సహాయపడుతుంది. పెరుగు ప్రోటీన్, కాల్షియం, రిబోఫ్లేవిన్, విటమిన్ బి6, విటమిన్ బి12 వంటి ముఖ్యమైన పోషకాలతో నిండి ఉంది. ఈ పోషకాలు రోజువారీ శరీర విధులకు సహాయపడతాయి. జీవక్రియను మెరుగుపరుస్తాయి. మొత్తం ఆరోగ్యాన్ని బలపరుస్తాయి. పెరుగు పోషక విలువలు మెరుగైన రోగనిరోధక శక్తికి, జీర్ణ ఆరోగ్యానికి తోడ్పడతాయి. క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల పేగుల సమతుల్యతను కాపాడటం ద్వారా, శరీర సహజ రక్షణ వ్యవస్థకు మద్దతు ఇవ్వడం ద్వారా అనేక సాధారణ సమస్యలను తగ్గించవచ్చు. చలికాలంలో పోషకాహార నిపుణులు పెరుగును పగటిపూట తినమని చెబుతున్నారు. ఉదయం లేదా మధ్యాహ్నం సమయంలో తీసుకోవడం వల్ల శరీరం దానిని సులభంగా జీర్ణం చేసుకోవడానికి వీలు కల్పిస్తుంది. చల్లబరిచే, పోషక లక్షణాలను పూర్తిగా ఉపయోగించుకోవచ్చు. పెరుగు సహజంగానే శరీరానికి చల్లదనాన్ని ఇస్తుంది. రాత్రి సమయంలో ఉష్ణోగ్రతలు తగ్గుతాయి కాబట్టి.. రాత్రిపూట పెరుగు తినడం జీర్ణక్రియకు ఆటంకం కలిగిస్తుంది. చలి సంబంధిత సమస్యలను మరింత పెంచుతుంది. ఇది శీతాకాలంలో రాత్రి సమయంలో తీసుకోవడానికి తక్కువ అనుకూలంగా ఉంటుంది. చలికాలంలో రాత్రిపూట పెరుగు తింటే కొంతమందిలో శ్వాసకోశ సమస్యలు వచ్చే అవకాశం ఉంది. చల్లదనం కారణంగా చలి, దగ్గు, గొంతు నొప్పి లేదా సైనస్ సమస్యలు వంటి లక్షణాలు తీవ్రమవుతాయి. పెరుగులో కాల్షియం, ఫాస్పరస్ అధికంగా ఉంటాయి. ఇవి ఎముకల బలాన్ని కాపాడటానికి అవసరమైన రెండు ముఖ్యమైన ఖనిజాలు. రోజూ పగటిపూట తీసుకోవడం వల్ల ఎముకల సాంద్రత, మొత్తం అస్థిపంజర ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. పెరుగు తక్కువగా కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో సహాయపడుతుంది. దీనిని సరిగ్గా తినడం ద్వారా గుండె సంబంధిత సమస్యలు వచ్చే ప్రమాదాన్ని తగ్గించవచ్చు. కాలక్రమేణా ఆరోగ్యకరమైన గుండెను నిర్వహించడానికి దోహదపడుతుంది. పెరుగులో లాక్టిక్ ఆమ్లం ఉంటుంది. ఇది చర్మాన్ని సున్నితంగా ఎక్స్‌ఫోలియేట్ చేస్తుంది. మృత కణాలను తొలగిస్తుంది. క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల పొడిబారడం, మందగించటానికి పేరుగాంచిన శీతాకాలంలో స్పష్టమైన, ఆరోగ్యకరమైన చర్మం కనిపించడానికి సహాయపడుతుంది.

# న్యూస్ పేపర్లలో బజ్జీ, వడలు తినడం ప్రమాదకరమా!



ఇండియాలో ముఖ్యంగా తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ వంటి రాష్ట్రాల్లో టీ బడ్డీలు, రోడ్డు పక్కన ఉన్న చిరు హొటళ్లలో సాయంత్రం స్నాక్స్ తినడం సాధారణం. బజ్జీలు, వడలు, బోండాలు ఎన్నెన్నో రుచులతో ఆకర్షిస్తాయి. ఇండియాలో ముఖ్యంగా తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ వంటి రాష్ట్రాల్లో టీ బడ్డీలు, రోడ్డు పక్కన ఉన్న చిరు హొటళ్లలో సాయంత్రం స్నాక్స్ తినడం సాధారణం. బజ్జీలు, వడలు, బోండాలు ఎన్నెన్నో రుచులతో ఆకర్షిస్తాయి. చాలా మంది ఈ వేడి వేడి పదార్థాలను పాత వార్తాపత్రికల్లో ఇస్తుంటారు. వాటిలోనే పార్శిల్ చేస్తారు. తక్కువ ఖర్చు, ఈజీగా పని పూర్తవుతుందని అనిపించినా, ఇందులో దాగి ఉన్న ఆరోగ్య ప్రమాదాలు చాలా తీవ్రమైనవి. వార్తాపత్రికల ప్రింటింగ్ ఇంక్, లెడ్ వంటి భారీ లోహాలు, రసాయనాలు, పిగ్మెంట్లు, బైండర్లు, యాడిటివ్లు ఉంటాయి. ఇవి ఆహారంలో కలిసినప్పుడు ముఖ్యంగా వేడి వేడిగా ఉన్న బజ్జీలు, వడలు వంటి పదార్థాల్లోకి ఇంక్ కలిసిపోతుంది. ఈ రసాయనాలు శరీరంలోకి ప్రవేశించి క్రమంగా పేరుకుపోయి, జీర్ణక్రియ సమస్యలు, టాక్సిసిటీ, కాలేయం, మూత్రపిండాల దెబ్బ, నాడీ వ్యవస్థ రుగ్మతలు, రోగనిరోధక శక్తి తగ్గడం వంటి ప్రమాదాలు కలిగిస్తాయి. వీటి తయారీకి వాడే కొన్ని పదార్థాలు క్యాన్సర్ కారకాలు (కార్సినోజెనిక్) కూడా. ముఖ్యంగా పిల్లలు, యువకులు, వృద్ధులు, రోగనిరోధక శక్తి తక్కువ ఉన్నవారు తొందరగా ఇబ్బందిపడతారు. భారత ఆహార భద్రతా ప్రామాణిక అథారిటీ 2018లోనే వార్తాపత్రికలను ఆహార ప్యాకేజింగ్ కోసం ఉపయోగించడం నిషేధించింది. అయినా చాలా చోట్ల ఈ పద్ధతి కొనసాగుతోంది. వార్తాపత్రికల్లో ఆహార పదార్థాల ప్యాకింగ్ నిషేధిస్తూ కఠిన చర్యలు తీసుకోవాలి. రూల్స్ ఉల్లంఘించిన వారికి అధిక జరిమానాలు విధించేలా ఆదేశాలు జారీ చేయాలి. నూనె పీల్చుకునేందుకు ఫుడ్ గ్రేడ్ అబ్సార్బెంట్ పేపర్ లేదా టిష్యూ పేపర్ ఉపయోగించండి. పార్శిల్ కోసం అల్యూమినియం ఫాయిల్, బ్రౌన్ పేపర్ బ్యాగులు లేదా బయోడిగ్రేడబుల్ ప్యాకెట్లు వాడండి. వార్తాపత్రికలో ప్యాక్ చేసిన లేదా వడ్డించిన ఫుడ్‌ను తీసుకోవడానికి నో చెప్పండి. మీ బాక్స్ తీసుకెళ్లి పార్శిల్ చేయించుకోండి. ఇంట్లో కూడా వండిన పదార్థాలను వార్తాపత్రికల్లో పెట్టి తినడాన్ని నిషేధించండి. ఆహారాన్ని ప్లేట్లలో వడ్డించండి లేదా అరటి ఆకులు, మంచి క్లాత్ వంటి సహజమైన వాటిని ఉపయోగించండి. ఇవి ఆరోగ్యానికి మేలు చేస్తాయి. పర్యావరణానికి కూడా మంచివి. ఈ చిన్న అలవాట్లు మార్చుకోవడం వల్ల మనం మాత్రమే కాకుండా మన ఫ్యామిలీ, సమాజం ఆరోగ్యంగా ఉంటుంది. రుచికరమైన బజ్జీలు, వడలు తినాలనిపిస్తే ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని సురక్షితమైన ప్రాంతాల్లో, శుభ్రమైన పాత్రల్లో తినండి. ఆరోగ్యమే మహాభాగ్యం.. దానిని కాపాడుకోవడం మన బాధ్యత అని గుర్తుంచుకోండి.

# నవ్వితే పోయేదేం లేదు.. అనారోగ్యం తప్ప!



నేటి ఒత్తిడితో కూడిన జీవితంలో, నవ్వు అనేది ఒక చౌకైన, ప్రభావవంతమైన ఔషధం. ఇది మానసిక స్థితిని తక్షణమే మెరుగుపరుస్తుంది, ఒత్తిడి హార్మోన్లను తగ్గిస్తుంది. నవ్వడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది, గుండె ఆరోగ్యానికి మేలు చేస్తుంది, శరీరంలో ఆక్సిజన్ స్థాయిలను పెంచుతుంది మరియు సంబంధాలను బలపరుస్తుంది. ప్రతిరోజూ బిగ్గరగా నవ్వడం ద్వారా అనేక ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చు. నేటి ఉరుకుల పరుగుల జీవితాల్లో ప్రజలు ఒత్తిడి, ఉద్రిక్తతను తమ నిత్య సహచరులుగా చేసుకున్నారు. కొన్నిసార్లు వారు దాని నుండి బయటపడటానికి ఖరీదైన చికిత్సలు, మందులను కూడా ఆశ్రయిస్తారు. కానీ, ఈ సమస్యకు చౌకైన, అత్యంత ప్రభావవంతమైన చికిత్స బిగ్గరగా నవ్వడం అని మీకు తెలుసా? నవ్వు మీ మానసిక స్థితిని తక్షణమే మెరుగుపరచడమే కాకుండా అనేక ఆరోగ్య ప్రయోజనాలను కూడా అందిస్తుంది. ఒక నివేదిక ప్రకారం, నవ్వు కార్టిసాల్ వంటి ఒత్తిడి హార్మోన్లను తగ్గిస్తుంది. రోగనిరోధక కణాలను పెంచుతుంది. ఇది శరీర రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తుంది. వ్యాధుల నుండి రక్షిస్తుంది. మనం నవ్వినప్పుడు, మన హృదయ స్పందన రేటు కొద్దిసేపు పెరుగుతుంది. తరువాత కండరాల సడలింపు, రక్తపోటు తగ్గుతుంది. ఇది శరీరమంతా రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది. ఫలితంగా, గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. బిగ్గరగా నవ్విన తర్వాత, డయాఫ్రాగమ్, ఊపిరితిత్తులు చురుగ్గా మారుతాయి. ఇది ఆక్సిజన్ స్థాయిలను పెంచుతుంది. ఊపిరితిత్తులలో చిక్కుకున్న గాలిని బయటకు పంపుతుంది. బిగ్గరగా నవ్వడం వల్ల శరీరంలో ఆక్సిజన్ పరిమాణం పెరుగుతుందని, శ్వాస తీసుకోవడం సులభతరం అవుతుంది. నవ్వు ఒత్తిడి హార్మోన్లను తగ్గిస్తుంది. డోపమైన్, సెరోటోనిన్ వంటి ఆనందాన్ని కలిగించే న్యూరోకెమికల్స్‌ను పెంచుతుంది. ఇది ఒత్తిడి, ఆందోళనను తగ్గిస్తుం. మనకు మంచి అనుభూతిని కలిగిస్తుంది. మనం మన భాగస్వాములతో, స్నేహితులతో, సహోద్యోగులతో లేదా కుటుంబ సభ్యులతో నవ్వుతున్నా, నవ్వు సంబంధాలలో సాన్నిహిత్యాన్ని, నమ్మకాన్ని పెంపొందిస్తుంది. నవ్వు ఒత్తిడిని కూడా తగ్గిస్తుంది. విభేదాలను పరిష్కరించడంలో సహాయపడుతుంది. ఇతరులను అర్థం చేసుకోవడానికి సహాయపడుతుంది.

# ఈ లక్షణాలను లైట్ తీసుకోవద్దు



స్థూలకాయులలో కొవ్వు కాలేయ (ఫ్యాటీ లివర్) సమస్యలు సర్వసాధారణం.. కానీ ప్రజలు తరచుగా సన్నగా ఉన్నవారికి వాటితో బాధపడరని అనుకుంటారు.. అది తప్పు. ఈ రోజుల్లో, సన్నగా ఉన్నవారికి కూడా కొవ్వు కాలేయ సమస్యలు వచ్చే అవకాశం ఉందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఈ రోజుల్లో, అనారోగ్యకరమైన ఆహారాలు, చెడు ఆహారపు అలవాట్లు, పేలవమైన జీవనశైలి.. ఫ్యాటీ లివర్ సమస్యలకు దారితీస్తాయి.. అయితే.. ఊబకాయం, బొడ్డు కొవ్వు ఉన్న వారికి ఫ్యాటీ లివర్ సమస్య ఎక్కువగా ఉంటుందని పేర్కొంటారు.. కానీ అలా కాదు.. సన్నగా బక్కగా ఉన్నవారు కూడా ఇప్పుడు ఫ్యాటీ లివర్ సమస్యను ఎదుర్కొంటున్నారు. ఫ్యాటీ లివర్ (కొవ్వు కాలేయం) అనేది అధిక కొవ్వు పేరుకుపోవడం ద్వారా వర్గీకరించబడిన ఒక పరిస్థితి. కాలేయంలో అధిక కొవ్వు పేరుకుపోయినప్పుడు, అది లివర్ సిర్రోసిస్‌కు దారితీస్తుంది. ఫిట్‌నెస్ పట్ల స్పృహ ఉన్న యువకులు ఫ్యాటీ లివర్ సమస్యలను ఎదుర్కొంటున్నారని.. దీని విషయంలో జాగ్రత్త తప్పనిసరి అని నిపుణులు చెబుతున్నారు. సన్నగా బక్కగా కనిపించే యువత కూడా ఫ్యాటీ లివర్ బారిన పడవచ్చు. బరువు పెరగడం, ఎక్కువసేపు కూర్చోవడం, ఆహారపు అలవాట్లు సరిగా లేకపోవడం వల్ల ఫ్యాటీ లివర్ వ్యాధి వస్తుందని నమ్ముతారు. ఈ రోజుల్లో, సన్నగా ఉన్నవారు కూడా ఫ్యాటీ లివర్ సమస్యతో బాధపడుతున్నారు. బయటి నుండి ఫిట్‌గా కనిపించే వ్యక్తులు జీవక్రియపరంగా ఆరోగ్యంగా ఉండకపోవచ్చు. ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం, సన్నగా కనిపించే, వ్యాయామం చేసే కొంతమందిలో విసెరల్ ఫ్యాట్ ఉండవచ్చు. ఈ రకమైన కొవ్వు చర్మం కింద కాకుండా శరీర అంతర్గత అవయవాలను చుట్టుముడుతుంది. ఈ దాచిన కొవ్వు శరీరంలో చాలా చురుకుగా ఉంటుంది. ఫిట్‌నెస్ లోపం ఉన్న వ్యక్తులలో విసెరల్ ఫ్యాట్ ఫ్యాటీ లివర్ సమస్యలకు దారితీస్తుంది. సన్నగా ఉన్నవారిలో ఫ్యాటీ లివర్ నిశ్శబ్దంగా అభివృద్ధి చెందుతుంది. దీని లక్షణాలు చాలా సాధారణం. ఫ్యాటీ లివర్ అలసట, పక్కటెముకల కింద తేలికపాటి నొప్పి, బరువు – అసౌకర్యాన్ని కలిగిస్తుంది. ఈ సంకేతాలను తరచుగా నిర్లక్ష్యం చేస్తారు. సన్నగా ఉన్నవారు తరచుగా రోగ నిర్ధారణ ఆలస్యంగా ఎదుర్కొంటారు. కాలేయ ఆరోగ్యాన్ని బాహ్య బరువు ద్వారా నిర్ణయించకూడదు. యోగా లేదా జిమ్‌ను క్రమం తప్పకుండా సాధన చేసే వ్యక్తులు లోపల ఏమి జరుగుతుందో గమనించాలి. కొవ్వు కాలేయం అనేది అధిక బరువు ఉన్నవారికి మాత్రమే వచ్చే వ్యాధి కాదు.. ఇది జీవనశైలి, జన్యుశాస్త్రం, అంతర్గత జీవక్రియ నమూనాల ద్వారా నిర్ణయించబడిన సమస్య అని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.

# రక్తపోటును తొలగించే డ్రింక్?



మహిళల్లో చాలా మందికి రక్తహీనత సమస్య ఉంటుంది. రక్తహీనత వల్ల పలు రకాల వ్యాధులు వచ్చే అవకాశం కూడా ఉంది. అంతేకాకుండా రక్త హీనతతో బాధపడేవారిలో తీవ్రమైన బలహీనతను కూడా ఉంటుంది. మహిళల్లో చాలా మందికి రక్తహీనత సమస్య ఉంటుంది. రక్తహీనత వల్ల పలు రకాల వ్యాధులు వచ్చే అవకాశం కూడా ఉంది. అంతేకాకుండా రక్త హీనతతో బాధపడేవారిలో తీవ్రమైన బలహీనతను కూడా ఉంటుంది.అలాంటి సందర్భాల్లో వైద్యులను సంప్రదించి రక్తం వృద్ధికి మందులు తీసుకోవల్సి ఉంటుంది. మీకూ రక్తహీనత ఉంటే వైద్యులు సూచించిన మందులతోపాటు ఆహారంలోనూ పలు మార్పులు చేర్చుకోవాల్సి ఉంటుంది. అవేంటంటే. రక్త పరిమాణాన్ని పెంచడంలో బీట్‌రూట్ దుంపలు చాలా కీలక పాత్ర పోషిస్తాయి. రక్త పరిమాణాన్ని పెంచడానికి బీట్‌రూట్ కంటే ప్రయోజనకరమైనది మరొకటి లేదు. రక్తం వృద్ధికి మీ ఆహారంలో వివిధ పద్ధతుల్లో దుంపలను చేర్చుకోవడం మంచిది. బీట్‌రూట్‌తో కూడా వివిధ వంటకాలు తయారు చేసుకోవచ్చు. బీట్‌రూట్‌తో పాటు, పాలకూర కూడా రక్త పరిమాణాన్ని పెంచడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. పాలకూరను ఆహారంలో వివిధ మార్గాల్లో తీసుకోవడం ద్వారా రక్త పరిమాణాన్ని పెంచడంలో సహాయపడుతుంది. పాలకూరను రోజూ ఆహారంలో తీసుకోవడం వల్ల తక్కువ రక్తపోటు సమస్యను శాశ్వతంగా తొలగిస్తుంది. ఆరోగ్యంగా ఉండటానికి ఉదయం ఖాళీ కడుపుతో బీట్‌రూట్, పాలకూర జ్యూస్ తాగడం మంచిది.

# 'నన్ను మీరే కాదు... ఎవ్వరూ పట్టుకోలేరు'




అమ్మిత్ రావ్, పర్వేజ్ సింబా, ప్రకాశ్ తుమినాడ్, రవి భట్, సంగీత లీడ్ రోల్స్‌లో నటించిన చిత్రం 'జిన్'. చిన్మయ్ రామ్ దర్శకత్వంలో నిఖిల్ ఎం. గౌడ నిర్మించిన ఈ చిత్రం ఈ నెల 19న రిలీజ్ కానుంది. 'జిన్ అనేది ఉండుంటే ఒకసారి వచ్చి నా చేతిని టచ్ చేయాలి, నన్ను మీరే కాదు... ఎవ్వరూ పట్టుకోలేరు' అనే డైలాగ్స్ ట్రైలర్‌లో ఉన్నాయి. ఈ సినిమా ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌కు అతిథిగా హాజరైన నిర్మాత రాజ్ కందుకూరి మాట్లాడుతూ%-% "థియేటర్స్‌లో కరెక్ట్‌గా భయపెడితే ఆడియన్స్ హారర్ చిత్రాలను ఆదరిస్తారు" అన్నారు. "జిన్' ట్రైలర్ నచ్చింది" అన్నారు సోహెల్ మాట్లాడుతూ .. 'తెలుగు ఆడియెన్స్ అన్ని భాషల చిత్రాల్ని, అన్ని భాషల టెక్నీషియన్లను ఆదరిస్తుంటారు. 'జిన్' ట్రైలర్ నాకు చాలా నచ్చింది. స్పూకీ వరల్డ్ అనే ట్యాగ్ లైన్ బాగుంది. జిన్‌లో గుడ్ జిన్ ఉంటుంది.. బ్యాడ్ జిన్ ఉంటుంది. ట్రైలర్ చూస్తే ఇది బ్యాడ్ జిన్ గురించి చెబుతున్నట్టుగా కనిపిస్తోంది. దర్శక, నిర్మాతలకు మంచి విజయం దక్కాలి. డిసెంబర్ 19న ఈ మూవీని అందరూ చూడండి' అని అన్నారు. దర్శకుడు చిన్మయ్ రామ్ మాట్లాడుతూ .. "మా 'జిన్' కోసం వచ్చిన ప్రతీ ఒక్కరికీ థాంక్స్. మా అందరినీ సపోర్ట్ చేసేందుకు డబ్బులు పెట్టి నిర్మించిన నిఖిల్ గారికి థాంక్స్. మా చిత్రం డిసెంబర్ 19న రిలీజ్ అవుతోంది. ఆడియెన్స్ అందరూ మా మూవీని చూడండి. మీరు పెట్టే డబ్బులకు సరిపడా ఎంటర్టైన్మెంట్ ఇస్తామ'ని అన్నారు.

# హైప్ లేని చిరు 'విశ్వంభర'.. పవర్‌ఫుల్ టీజర్‌ని ప్లాన్ చేస్తున్న మేకర్స్




మెగాస్టార్ చిరంజీవి డ్రీమ్ ప్రాజెక్ట్‌గా భావిస్తున్న అడ్వెంచర్ ఫాంటసీ చిత్రం 'విశ్వంభర' వాయిదా పడిన విషయం తెలిసిందే. రెండేళ్ల క్రితం భారీ అంచనాల మధ్య ప్రారంభమైన ఈ సినిమా పోస్ట్ ప్రొడక్షన్ పనులు ఇంకా కొనసాగుతున్నాయి. ముందుగా ఈ చిత్రాన్ని 2026 సంక్రాంతి కానుకగా విడుదల చేయాలని మేకర్స్ ప్లాన్ చేశారు. ఇందులో భాగంగా విశ్వంభర సినిమా టీజర్‌ను కూడా విడుదల చేశారు. ఈ టీజర్‌లో నాసిరకం విజువల్స్ ఉండడంతో అభిమానుల నుంచి పెద్దఎత్తున్న విమర్శలు వచ్చాయి. దీంతో ఈ సినిమా %ఎఖీశ%పై ప్రత్యేక శ్రద్ధ తీసుకుని అద్భుతమైన విజువల్ ఫీస్ట్ అనుభవాన్ని అందించాలనే లక్ష్యంతో ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. ప్రస్తుతం ఈ చిత్రం 2026 సమ్మర్లో విడుదలయ్యే అవకాశం ఉంది. ఇప్పటివరకు, 'విశ్వంభర'పై సాధారణ ప్రేక్షకులు, మెగా ఫ్యాన్స్ నుంచి ఆశించిన స్థాయిలో ఆసక్తి కనిపించడం లేదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో సినిమాపై అంచనాలను భారీగా పెంచేందుకు మేకర్స్ త్వరలోనే పవర్‌ఫుల్ టీజర్ను విడుదల చేయాలని నిర్ణయించుకున్నట్లు సమాచారం. ఈ సినిమాతో స్టార్ హీరోయిన్ త్రిష చాలా ఏళ్ల తర్వాత తెలుగు చిత్ర పరిశ్రమలోకి రీ-ఎంట్రీ ఇవ్వనుంది. గతంలో తెలుగులో స్టార్ హీరోలతో అనేక హిట్ చిత్రాల్లో నటించిన త్రిష, కొంతకాలంగా పూర్తిగా తమిళ సినిమాలకే పరిమితమైంది. మెగాస్టార్‌తో ఆమె జోడీ కట్టడంపై ఫ్యాన్స్ ప్రత్యేకంగా ఆసక్తి చూపిస్తున్నారు. ప్రస్తుతం చిరంజీవి నటిస్తున్న మన శంకర్ వర ప్రసాద్ గారు చిత్రం విడుదలైన తర్వాతే, విశ్వంభర ప్రమోషన్స్‌ను భారీ ఎత్తున ప్రారంభించేందుకు ప్లాన్ చేస్తున్నట్లు ఫిల్మ్ నగర్ వర్గాలు చెబుతున్నాయి.


# నాకు ఎవరితోనూ పెళ్లి కాలేదు'.. రూమర్స్‌పై మెహరీన్ ఫైర్..!



టాలీవుడ్ హీరోయిన్ మెహరీన్ ఫిర్జాదా గురించి తెలుగు ప్రేక్షకులకు పరిచయం అక్కర్లేదు. కృష్ణగాడి వీర ప్రేమగాథ మూవీతో టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చిన ముద్దుగుమ్మ పలు సూపర్ హిట్ చిత్రాల్లో నటించింది. వెంకీమామ, వరుణ్ తేజ్ నటించిన ఎఫ్2, ఎఫ్3 సినిమాలతో అభిమానులను మెప్పించింది. అంతేకాకుండా రాజా ది గ్రేట్ చిత్రంలో రవితేజ సరసన కనిపించింది. అయితే సినీతారలపై రూమర్స్ రావడం సహజం. డేటింగ్, పెళ్లి అంటూ ఎప్పుడో ఒకసారి రూమర్స్ వినిపిస్తూనే ఉంటాయి. గతంలో మెహరీన్‌పై కూడా అలాగే వదంతులు వచ్చాయి. మెగా హీరో సాయి ధరమ్ తేజ్‌తో మెహరీన్ ప్రేమలో ఉన్నారంటూ వార్తలొచ్చాయి. ఆ తర్వాత అదంతా ఫేక్ అని తేలిపోయింది. ?అప్పటి నుంచి మెహరీన్ సినిమాలతో బిజీ అయిపోయింది. అయితే తాజాగా మరోసారి మెహరీన్ పెళ్లి అంటూ వార్తలొచ్చాయి. సోషల్ మీడియాలో మరోసారి వైరల్‌గా మారాయి. దీంతో మెహరీన్ ఆగ్రహం వ్యక్తం చేసింది. ఎలాంటి సమాచారం లేకపోయినా ఇలాంటి వార్తలు రాయడం చూస్తుంటే వింతగా అనిపిస్తోందని ట్వీట్ చేశారు. కేవలం డబ్బుల కోసం పనికిమాలిన వార్తలతో జర్నలిజం పూర్తిగా దెబ్బతినిందని మెహరీన్ తన పోస్ట్‌లో రాసుకొచ్చారు. ఈ విషయంపై రెండు ఏళ్లుగా మౌనంగా ఉన్నానని.. నిరంతరం ఇలాంటి వేధింపుల కారణంగా ఈ రోజు మాట్లాడాల్సి వస్తోందని అన్నారు. తాను ఎవరో ఓ వ్యక్తిని పెళ్లి చేసుకున్నట్లు రాశారని మెహరీన్ ఆవేదన వ్యక్తం చేసింది. తాను ఎప్పుడు కలవని వ్యక్తితో పెళ్లయిందని రాయడం ఎంతవరకు కరెక్ట్ అని ప్రశ్నించింది. నాకు ఇప్పటి వరకు ఎవరితోనూ పెళ్లి కాలేదు.. నన్ను నమ్మండి అంటూ పోస్ట్ చేసింది. నేను పెళ్లి చేసుకోవాలని నిర్ణయించుకున్నప్పుడు.. ఈ ప్రపంచం మొత్తానికి తెలిసేలా చేసుకుంటానని మెహరీన్ ఫుల్ క్లారిటీ ఇచ్చేశారు. ఈ ట్వీట్‌తో మెహరీన్ పెళ్లి రూమర్స్‌కు ఇక చెక్ పడినట్లే.

# కేకేఆర్ జట్టులోకి శ్రీలంక ఫాస్ట్ బౌలర్.. రూ.18కోట్లు పలికిన మతీషా పతిరానా!

ఐపీఎల్ 2026 వేలం అబుదాబి వేదికగా రసవత్తరంగా సాగుతున్నది. 77 స్లాట్స్ కోసం భారత, విదేశీ క్రికెటర్లు పోటీపడుతున్నారు. ఇప్పటి వరకు సాగిన వేలంలో అత్యధికంగా ఆస్ట్రేలియా క్రికెటర్ కామెరాన్ గ్రీన్ అత్యధికంగా రూ.25.20 కోట్లకు కోల్‌కతా నైట్ రైడర్స్ కొనుగోలు చేసింది. దాంతో ఐపీఎల్‌లో అత్యధిక ధరకు అమ్ముడయిన విదేశీ ఆటగాడిగా గ్రీన్ నిలిచాడు. శ్రీలంక ఫాస్ట్ బౌలర్ మతీషా పతిరానా కోసం పలు జట్లు పోటీపడ్డాయి. రూ.2కోట్ల బేస్ ప్రైజ్‌తో వేలంలోకి వచ్చిన ఈ ఫాస్ట్ బౌలర్ కోసం ఢిల్లీ, లక్నో జట్లు పోటీపడ్డాయి. ఇరు జట్లు రూ.13కోట్ల వరకు వెళ్లాయి. మధ్యలో కేకేఆర్ సైతం ఎంట్రీ ఇచ్చింది. అదే సమయంలో సీఎస్‌కే సైతం ఆసక్తిని మళ్లీ జట్టులోకి తీసుకునేందుకు ఆసక్తి చూపింది. రూ15కోట్లకు బిడ్ వేసింది. కేకేఆర్ రూ.16కోట్లకు కొనుగోలు బిడ్ వేసింది. అయితే, లక్నో ఏమాత్రం వెనక్కి తగ్గలేదు. కోల్‌కతా రూ.18కోట్లకు వేలంలో దక్కించుకొని తమ జట్టులో చేర్చుకుంది. ఐపీఎల్ వేలంలో ఇప్పటికే కామెరూన్ గ్రీన్‌ను రికార్డు ధరకు దక్కించుకున్న కేకేఆర్ తాజాగా.. శ్రీలంక ఫాస్ట్‌బౌలర్‌ను సైతం రూ.18కోట్లకు కొనుగోలు చేసి అందరినీ షాక్‌కు గురి చేసింది. మిచెల్ స్టార్క్ స్థానాన్ని భర్తీ చేసేందుకు కేకేఆర్ డెత్ బౌలర్‌ను జట్టులోకి తీసుకోవాలని భావించింది. దాంతో పతిరానా కోసం తీవ్రంగా పోటీ పడింది. డెత్ ఓవర్లలో పతిరానా దిట్ట. యార్కర్లు వేయడంలో స్పెషలిస్ట్. అందుకే ఈ లంక బౌలర్‌ను బేబీ మలింగగా పిలుస్తుంటారు. పతిరానా గతంలో చెన్నై తరఫున నిలడగా రాణించాడు. మతీషా పతిరానా ఐపీఎల్‌లో 32 మ్యాచుల్లో 1016 పరుగులు చేయడంతో పాటు 47 వికెట్లు పడగొట్టాడు.







## కుర్రాళ్లకు జాక్‌పాట్.. రూ.14.20 కోట్లు పలికిన చిచ్చరపిడుగులు..!

ఐపీఎల్ మినీ వేలంలో కుర్రాళ్లు సైతం భారీ ధర పలుకుతున్నారు. దేశవాళీ క్రికెట్‌లో దంచేస్తున్న.. వికెట్ల వేటతో రెచ్చిపోతున్న ఆటగాళ్లపై ఫ్రాంచైజీలు కోటీశ్వరులను చేస్తున్నాయి. జమ్ముకశ్మీర్ పేసర్ అకీబ్ దార్ రూ.8.40 కోట్లు పలకగా.. ఉత్తరప్రదేశ్ కుర్రాడు ప్రశాంత్ వీర్ ఏకంగా రూ.14.20 కోట్లు కొల్లగొట్టాడు. మరో యంగ్‌స్టర్ కార్తిక్ శర్మ ను సైతం రూ.14.20 కోట్లకు దక్కించుకుంది చెన్నై సూపర్ కింగ్స్. దేశవాళీ క్రికెట్‌లో రాణిస్తున్న కుర్రాళలు ఐపీఎల్ వేలంలో కోట్లు పలుకుతున్నారు. విధ్వంసక ఆటగాడైన ప్రశాంత్ వీర్ రూ.30 లక్షలతో వేలంలోకి రాగా.. అతడిని రూ.14.20 కోట్లకు పట్టేసింది చెన్నై సూపర్ కింగ్స్. అలానే వికెట్ కీపర్, బ్యాటర్ అయిన కార్తిక్ శర్మ కోసం కోల్‌కతా నైట్ రైడర్స్‌తో పోటీపడిన సీఎస్కే చివరకు రూ.14.20 కోట్లకు దక్కించుకుంది. నిఖార్సైన రవీంద్ర జడేజా స్థానాన్ని వీరిలో భర్తీ చేయాలనే ఉద్దేశంతోనే ప్రశాంత్, కార్తిక్‌లై చెన్నై ఫ్రాంచైజీ కోట్లు కుమ్మరించింది. లెఫ్ట్‌హ్యాండ్ బ్యాటరైన ప్రశాంత్ ఇటీవల యూపీ టీ20లో 155.34 స్ట్రయిక్ రేటుతో 320 పరుగులు సాధించాడు. బంతితోనూ రాణించి 8 వికెట్లు కూల్చాడీ లెఫ్ట్ ఆర్మ్ స్పిన్నర్. ఇక సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో ఆరు ఇన్నింగ్స్‌ల్లో 112 రన్స్.. బంతితోనూ తిప్పేస్తూ 9 వికెట్లు పడగొట్టాడు. 19 ఏళ్ల కార్తిక్ ఇప్పటివరకూ టీ20ల్లో 12 మ్యాచుల్లో 162.93 స్ట్రయిక్ రేటుతో 334 పరుగులు సాధించాడు.






## స్పోర్ట్స్

### ఒకప్పుడు మ్యాచ్ విన్నర్లు.. ఇప్పుడేమో కనీస ధర పలకలే..!





ఐపీఎల్ మినీ వేలంలో యువక్రికెటర్లు కోట్లు కొల్లగొడుతుంటే.. గత సీజన్లలో దంచేసిన ఆటగాళ్లకు మాత్రం చుక్కెదురైంది. కనీస ధరకు కూడా వీళ్లను కొనేందుకు ఏ ఫ్రాంచైజీ ఆసక్తి చూపించలేదు. ఫలితంగా పృథ్వీ షా విజయ్ శంకర్, రచిన్ రవీంద్ర బెయిర్‌స్టో, రహ్మానుల్లా గుర్బాజ్ వంటి స్టార్లు నిరాశకు లోనయ్యారు. వీరిలో పాటు న్యూజిలాండ్, ఆస్ట్రేలియా ప్లేయర్లకు కూడా వేలంలో బిగ్ షాక్ తగిలింది. ఇండియన్ ప్రీమియర్ లీగ్ వేలంపై భారీ ఆశలు పెట్టుకున్న క్రికెటర్లకు ఊహించని షాకిచ్చాయి ఫ్రాంచైజీలు. గతంలో మ్యాచ్ విజేతలుగా పేరొందిన రచిన్ రవీంద్ర, బెయిర్‌స్టో, డెవాన్ కాన్వే, లివింగ్‌స్టోన్ వంటి హిట్టర్లను కనీస ధరకు కూడా ఎవరూ కొనలేదు. ఇటీవల సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో అర్ధ శతకాలతో రెచ్చిపోయిన పృథ్వీ షా, సర్ఫరాజ్ ఖాన్‌లను సైతం ఫ్రాంచైజీలు పట్టించుకోలేదు. తెలుగు కుర్రాడు శ్రీకర్ భరత్‌ను సైతం వదిలేశారు. ఇక భారత అన్‌క్యాప్డ్ ప్లేయర్లలో శివం మావి, మహిపాల్ లొమ్‌రోర్, అన్మోల్‌ప్రీత్ సింగ్.. తదితరులు వేలంలో అమ్ముడుపోలేదు. అలానే విశ్వవేదికపై చెలరేగిన బౌలర్లు అట్కిన్సన్, మ్యాట్ హెన్రీలను ఎవరూ కొనలేదు. ప్రస్తుతానికి అమ్ముడుపోని ఆటగాళ్ల జాబితా ఇది. భారత క్రికెటర్లు : విజయ్ శంకర్, రాహుల్ చాహర్, ఆకాశ్ దీప్, పృథ్వీ షా, సిమర్జిత్ సింగ్, రాజ్ లింబానీ, తుషార్ రహేఉజా, రుచిత్ అహిర్, సన్వీర్ సింగ్, కమలేష్ నగర్‌కొటి, తనుష్ కొతియాన్, మహిపాల్ లోమ్‌రోర్, రాజ్‌వర్ధన్ హంగ్రేకర్, ఈడెన్ టామ్, ఆర్య దేశాయ్, యశ్ ధుల్, అభినవ్ మనోహర్, అన్మోల్‌ప్రీత్ సింగ్, అభినవ్ తెజ్రన, అథైర్వ తైడే, శివం మావి, కేఎస్ భరత్, దీపక్ హుడా, సర్ఫరాజ్ ఖాన్, కుమార్ కార్తికేయ సింగ్, విఘ్నేష్ పుతూర్, ప్రశాంత్ సోలంకి, కరన్ శర్మ.

PRINTED AND PUBLISHED BY PANUTULA PRIYANKA, ON BEHALF OF PANUTULA PRIYANKA, PRINTED AT M/S.PARAHUSHAR PRINTING PUBLICATION, 1-4-36, SRINAGAR COLONY, MAHABUBABAD, WARANGAL TELANGANA -506101.AND PUBLISHED AT #H.NO.12-155, RAVINDER REDDY COMPLEX, NEAR HANUMANTEMPLE, IDA BOLLARAM MUNICIPALITY, JINNARAM MANDAL, SANGAREDDY DIST - 502325, TELANGANA STATE. EDITOR: PANUTULA PRIYANKA. RNI NO: TGTEL/25/A1872, Email: mathrubhoomiceo@gmail.com, Phone: 9182698313.